VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. 203

విశాలాంధ్ర

206282

సంపుటి 12 | విజయవాడ • 5 అక్టోబరు 1962 • శుక్రవారం | సంచిక 180

'విశాలాంధ్ర' పత్రిక

చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం ...	28.00 ...	30.00
ఆరు మాసాలు ...	14.00 ...	15.00
మూడు మాసాలు ...	7.00 ...	7.75
ఒక మాసం ...	2.40 ...	2.60

ప్రభుత్వోద్యోగులలో మద్యపానం నిరోధించే యత్నం

ప్రవర్తనా నియమావళికి సవరణలు చేర్చబడతాయని ప్రకటన

[illegible]

సమగ్ర నిరాయుధీకరణకై కోట్లాది ప్రజల సంతకాల సేకరణ

అణ్వస్త్ర రాజ్యాలను పునరాలోచించేటట్లు చేయగలదని శ్రీ మిరాజ్‌కర్ ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 4

"సార్వత్రిక నిరాయుధీకరణను బలపరుస్తూ, డిమాండ్ చేస్తూ ప్రపంచమంతటా కోటాది సంతకాలు సేకరించినట్లయితే అణ్వస్త్రాలు ఉత్పత్తి చేసే దేశాల నాయకులు యుద్ధాన్ని ప్రారంభించే విషయమై ఆలోచించే ముందు ఒకటికి రెండు సారు ఈ జనవాణి హెచ్చరికను గూర్చి మథన పడేటట్లు చేస్తుంది" అని భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్ మిరాజ్‌కర్ నిన్న ఇక్కడ ఒక కార్మిక సమావేశములో మాట్లాడుతూ చెప్పారు.

నిన్న సాయంత్రం ప్రతాపగిర్జీకోటీ వద్ద "నిరాయుధీకరణ - శాంతి సంఘం" అన్న అంశంపై సభలో మాట్లాడుతూ శ్రీ మిరాజ్‌కర్ పైవిధంగా అన్నారు. సభకు శ్రీ మస్కం మోహియుద్దీన్ అధ్యక్షతవహించారు. ఈ సభ "భారత నిరాయుధీకరణ - శాంతి సంఘ" హైదరాబాదు శాఖచే ఏర్పాటు చేయబడింది.

శ్రీ మిరాజ్‌కర్ యింకా యిలా అన్నారు:

"వివిధ పరిశ్రమలలోని ట్రేడ్ యూనియన్లన్నీ కలసి ఎక్కడికక్కడ "శాంతి-నిరాయుధీకరణ సంఘం"గా ఏర్పడి, పెద్దయత్నాన సంతకాలు సేకరించాలి. అయితే కేవలం శాసనంపై సంతకం చేయించితేనే చాలదు. నిరాయుధీకరణ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి. ఎవరికి వారు ఉద్యమం లోకి కదలి మరిన్ని ఎక్కువ సంతకాలు సేకరించేటట్లు ఉత్సాహపర్చగలగాలి. ఈ సమస్యపై ప్రజాభిప్రాయాన్ని వ్యక్తీకరింపజేసి సమీకరించవచ్చు. సంతకాలవల్ల ఏమవుతుందని ప్రశ్నించేవారికి ఆ విధంగా తగు సమాధానం యివ్వవచ్చు.

"మాస్కో శాంతి నిరాయుధీకరణ మహాసభ విశేషాన్ని మీరు పరిశీలించేటట్లయితే, ఈ సభకు ఒక్క భారత దేశంనుండే 100 కు పైగా ప్రతినిధులు వెళ్ళారు. దీన్నిబట్టి మనదేశం ఈమహా

(మిగతా 2వ పేజీలో)

కేరళ మిశ్రమ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

శాసనసభ కమ్యూనిస్టుపార్టీ ఉప నాయకుడు శ్రీ అచ్యుతమీనన్ చే

తిరువనంతపురం, అక్టోబరు 3

ప్రస్తుత కేరళ మంత్రివరంపై విశ్వాసరాహిత్య తీర్మానానికి కేరళ శాసనసభలోని కమ్యూనిస్టుపార్టీ ఉపనాయకుడు శ్రీ సి. అచ్యుతమీనన్ నేడు నోటీసు యిచ్చారు.

విశ్వాస రాహిత్య తీర్మానాన్ని చర్చకు తీసుకొని రావడానికి 20మంది సభ్యుల నోటీసువుంటే సరిపోతుంది.

శాసనసభలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు 29 మంది వున్నారు.

శాసనసభా సమావేశం నేడే ప్రారంభమైంది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి రెండు రోజులపాటు ఎన్నికలలో సమావేశమై నిన్ననే ముగిసింది. శ్రీ ఆర్. శంకర్ నాయకత్వానగల మంత్రివర్గం రాజీనామా యివ్వాలనీ, తిరిగి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ సమితి తీర్మానం చేసింది.

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రదేశ్ శాసనసభా ప్రతిపక్ష నాయకుడు అయిన శ్రీ నంబూదిరిపాద్ మాట్లాడుతూ మిశ్రమ మంత్రివర్గ నాయకుడు, ముఖ్యమంత్రి అయిన శ్రీ పట్టం తానుపిళ్ళై రాజీనామా యిచ్చిన తరువాత తితిమ్మా మంత్రులుకూడా రాజీనామా యిచ్చినట్లే ఎంచాలనీ, అందువల్ల పాత మంత్రివర్గం కొనసాగడమంటూ లేదన్నారు.

ఇది యిలావుండగా పి. యస్. పి. మిశ్రమ మంత్రివర్గంనుండి వైదొలగాలనే భావం ఆపార్టీ నాయకత్వవర్గాల్లో ప్రబలంగావున్నట్టు ఢిల్లీనుండి వార్తలు వస్తున్నాయి.

నేడు ప్రారంభమైన కేరళ శాసనసభా సమావేశం పదకొండు రోజులపాటు జరుగుతుంది. నేడు ప్రశ్నోత్తరాల అనంతరం ఎలాంటి సభా కార్యక్రమాన్ని నిర్వహించకుండానే ఇప్పటికే మరణించిన ఆరోగ్య శాఖామంత్రి శ్రీ వి. కె. వేలప్పన్, మరో పి. యస్. పి. సభ్యుడు శ్రీ పి. కె. హరిశ్చంద్రనాయర్ గౌరవార్థం సభను వాయిదా వేశారు.

మంత్రి శ్రీ వేలప్పన్ మృతికి సంతాపాన్ని వ్యక్తంచేయడం ముఖ్యమంత్రి శ్రీ శంకర్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ తదితరులు ప్రసంగించారు.

ఆయన గౌరవార్థం ఒక నిముషం పాటు సభవారు మౌనంగా నిలబడినట్లయితే నేటి సభను వాయిదా వేశారు.

కేరళ మంత్రివర్గం నుండి పి. యస్. పి. వైదొలుగుతుందా?

న్యూఢిల్లీ, అక్టోబరు 3

ఈ నెల ఆరో తేదీ ఢిల్లీలో జరుగనున్న అఖిలభారత సమావేశ మవుతున్న ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం తానుపిళ్ళై నాయకత్వంగల మంత్రివర్గం రాజీనామా యివ్వడంపై కేరళలో ఏర్పడిన రాజకీయ పరిస్థితులను గురించి చర్చించనుంది.

కేరళలో తమమద్దతుంటేనే మిశ్రమ మంత్రివర్గంలో వుండాలా లేక ప్రతిపక్షంగా వ్యవహరించాలా అన్న ముఖ్యమైన విషయాన్ని గురించి నిర్ణయించనున్నారు.

మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచిన రోజులవున్న పరిస్థితులు నేడు ఏమాత్రం లేవనీ, అందువలన ఆ రాష్ట్రంలో ప్రజా సోషలిస్టు పార్టీ ప్రతిపక్షంలో ఉండడం మంచిదనే అభిప్రాయం పార్టీ నాయకత్వంలో ప్రబలంగా వున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెసును యింకా తమపార్టీ బలపరించాయి.

పరదవలసిన అవసరంలేదని కూడా భావించబడుతున్నది.

కేరళ పి. యస్. పి. నాయకుడుగా శ్రీ చంద్రశేఖరన్ ఎన్నిక

తిరువనంతపురం, అక్టోబరు 3

కేరళ మిశ్రమ మంత్రివర్గంలోని రెవిన్యూ, న్యాయశాఖామంత్రి శ్రీ కె. చంద్రశేఖరన్ ఆరాష్ట్ర శాసనసభలో ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడుగా శ్రీ తానుపిళ్ళై స్థానంలో నేడు ఎన్నికయ్యారు.

పార్టీలోని 14 మంది సభ్యులు నేటి సమావేశానికి హాజరయ్యారు.

బొగ్గు కేటాయింపు

హైదరాబాద్, అక్టోబరు 4

ఇటుక-సున్నం బట్టీలకు కావలసిన బొగ్గు 1963 జనవరి ఒకటినుండి సంవత్సరానికి కొంత మొత్తం కేటాయించబడుతుంది. వ్యాపారస్థులు తమకు కావలసిన బొగ్గును గురించి ముందుగానే దరఖాస్తులు పెట్టుకోవాలి. (వి. వి.)

15 ఏండ్లు దాటినా పెండింగులోవున్న ఫైలు

తిరువనంతపురం, అక్టోబరు 3

కేరళ ప్రభుత్వంలో సర్వే ల్యాండ్ రికార్డ్సుశాఖకు సంబంధించిన ఫైలు ఒకటి గత 15 సంవత్సరాలుగా పెండింగులో వున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడు శాసన సభలో చెల్లడించారు.

ప్రభుత్వ సచివాలయంలో 2043 ఫైళ్ళూ, ఆయా ప్రభుత్వ శాఖల కార్యాలయాలలో 5134 ఫైళ్ళూ గత రెండేండ్లకు పైగా పెండింగులో వున్నాయని కూడా శ్రీ శంకర్ తెలియజేశారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ యం. నారాయణ కురూప్ ప్రశ్నకు, ముఖ్యమంత్రి శ్రీ శంకర్ జవాబు చెబుతూ, ఈ పెండింగు ఫైళ్ళ వివరాలను లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

బందిపోటు దొంగల కాల్పి వేత

గ్వాలియర్, అక్టోబరు 3

చేతిమోసిన బందిపోటు దొంగ సోనాసింగ్, అతని మరో అనుచరుడు మధ్యప్రదేశ్‌లోని బర్ఖేడ్ గ్రామంలో పోలీసుల కాల్పులకు గురై చనిపోయారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి పశ్చిమ దేశాల విముఖత

జెనీవా, అక్టోబరు 2

అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయమై సోవియట్ చేసిన మూడుప్రత్యామ్నాయ ప్రతిపాదనలు, నిజానికి సోవియట్ మొగటు చేసిన ప్రతిపాదనకు మారు రూపాలు మాత్రమే అని చెప్పి, బ్రిటన్, అమెరికా ప్రతినిధులు నేడు వాటిని తృణీకరించారు. రష్యా, అమెరికా, బ్రిటిష్ ప్రతినిధులతో కూడిన అణ్వాయుధ పరీక్షల నిషేధపు ఉపసంఘంలో వీరి వైఖరిని అవలంబించారు.

"ఎంతో వేసులుబాటు ధోరణితో సోవియట్ వివిధ ప్రతిపాదనలు చేస్తున్నా, బ్రిటన్, అమెరికాలు ఇలాంటి వైఖరి అవలంబించడం, అణ్వాయుధ పరీక్షల నిషేధిస్తూ ఒడంబడికకు రావడం ఆ రెండుదేశాల ప్రభుత్వాలకూ ఇష్టం లేదనేందుకూ ముఖ్యమైన నిదర్శనం" అని సోవియట్ ప్రతినిధి సెమియాన్ బారాస్కిన్ జవాబు చెప్పారు. ఎటువంటి ఫలితమూ లేకుండా, నిరర్థక చర్చలను కొనసాగించడమే తమకు కావలసినదని బ్రిటన్, అమెరికాలు రుజువు చేసుకుంటున్నాయన్నారు ఆయన.

సోవియట్ ప్రతిపాదించిన మూడు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలివి:

(1) నవంబరు 28న సోవియట్ ప్రతిపాదించిన మసాయిదా ఒడంబడిక (2) 17 దేశాల నిరాయుధీకరణ సమావేశంలో ఎనిమిది తటస్థ దేశాల ప్రతినిధులు ప్రతిపాదించిన రాజీపథకం (3) అంతరిక్షంలోనూ, సముద్రగర్భంలోనూ అణ్వాయుధ పరీక్షలను పూర్తిగా నిషేధిస్తూ ఒడంబడిక చేసుకోవడంతో పాటు భూగర్భ పరీక్షలను నిలిపివేసేందుకు ఏకగ్రీవాభిప్రాయం ఏర్పడుతూవుందన్న పాక్షిక నిషేధపు పథకం.

ఈ మూడింటినీ కట్టుకట్టి బ్రిటన్, అమెరికాలు నేటి సమావేశంలో తృణీకరించాయి.

ఎమెన్‌కు అమెరికా ఆయుధాలు

మోసుకు పోవడానికి వైమానికుల వ్యతిరేకత

కైరో, అక్టోబరు 2

ఎమెన్‌లో రాజును బలపరిచే వారికి హుస్సేన్ రాజకుమారుని నుండి సంపబడినవని చెబుతున్న అమెరికా ఆయుధాలతో సౌదీఅరేబియా విమానం నేడు కైరోలో దిగింది. ఆ విమానంలోని వారు ఆ ఆయుధాలను తీసుకుపోవడం ఇష్టంలేదని, తమకు రాజకీయ రక్షణ ఇవ్వమనికోరగా ఆరబ్ రిపబ్లిక్ ఇచ్చింది.

తాము సోదరఅరబ్బులకువ్యతిరేకంగా ఆయుధాలు మోసుకొని పోవలసినదుకో లేదని ఆ విమానంలో వున్న వారు అన్నారు. వారికి కైరో ఆరబ్ రిపబ్లిక్ సాంస్కృతిక శాఖామంత్రి స్వాగతం చెప్పారు.

'స్వతంత్రాన్ని మన్నించే దేశాలతో సహకారం'

యెమెన్ విదేశాంగ విధానానికి పునాది అని ప్రధాని వెల్లడి

కైరో, అక్టోబరు 2

"యెమెన్ రిపబ్లిక్ స్వతంత్రాన్ని మన్నించే దేశాలతో సహకారం" అన్నదే ప్రధానంగా తమ విదేశాంగ విధానానికి పునాదిగా వుంటుందని క్రొత్త యెమెన్ రిపబ్లిక్ ప్రధాని కర్నల్ అబ్దుల్లా ఎల్-సల్లాల్ నేడిక్కడ ప్రకటించారని కైరో రేడియో తెలియజేస్తున్నది.

"మా ఆంతరంగిక వ్యవహారంలో ఎవరినీ జోక్యం కలగచేసుకోనివ్వను"ని ఆయన అధ్యక్షత భవనానికిముందు జరిగిన పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.



'నూతనప్రతిపక్షస్థాపనే మాకర్తవ్యమ'ని వాజ్‌పాయ్ అన్నారు-వార్త.

సమ్మెచేసే కార్మికులపై కలకత్తావద్ద కాల్పులు

ఇద్దరి మరణం; మొత్తం 70 మంది గాయపడ్డట్లుగా పోలీసుల కథనం

కలకత్తా, అక్టోబరు 3

ఇక్కడికి సుమారు కి మీ. దూరంలోవున్న బేలూరులో ఇనుము, ఉక్కు ఫ్యాక్టరీవద్ద కార్మికుల ప్రదర్శనపై పోలీసుల ఈ సాయంత్రం కాల్పులు జరపగా, ఇద్దరు వ్యక్తులు చనిపోయారని, మరో ఆరుగురికి తుపాకి గుండ్లగాయాలు తగిలాయని ఇక్కడికందిన వార్తలన్నీ తెలుస్తున్నవి.

ప్రదర్శకులను చెదరగొట్టడానికని పోలీసులు కాల్పులు జరిపినమీదట, కోపోద్రిక్తులైన ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళు, చేతిబాంబులు విసిరి ఒక పోలీస్ వ్యాన్‌కు నిప్పంటించారని తెలుస్తున్నది. ఒక పోలీసును చితకగొట్టి చంపారట. పోలీసు దళాలు ప్రదర్శకులను చెదరగొట్టడానికని వెంటాడుతున్న సమయంలో, ఈ కనబడుటకాగా వెనక వుండిపోగా, ప్రదర్శకులు ఇతనిని ఎత్తుకుపోయి దాడిచేసారట. పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య జరిగిన ఈ సంఘర్షణలో 30 మంది పోలీసులతో పాటు దాదాపు 70 మంది గాయపడ్డారని తెలుస్తోంది.

ఈ ఫ్యాక్టరీలోని కార్మికులు గత పదిరోజులుగా సమ్మె చేస్తున్నారని, ఫ్యాక్టరీలో తయారైన కొన్ని పరికరాలను కొత్తవారి నుపయోగించి బయటికి పంపుతుండగా, సమ్మె చేస్తున్న కార్మికులు అడ్డుకొంటారని పోలీసు అధికారుల కథనం.

పోలీసులు, ఫ్యాక్టరీ యజమానులు ప్రదర్శకులను ప్రశాంతంగా వెళిపోవలసిందని చేసిన హెచ్చరికను ప్రదర్శకులు పాటించలేదట. పైగా, వారు పోలీసులపై రాళ్ళు, రప్పలు, చేతి బాంబులు విసిరారట. అంగుళిమాదట లాఠీలు ధరించి వున్న పోలీసులు ప్రదర్శకులను తరుముతూ పెంటబడ్డారట.

ప్రదర్శకులు మళ్ళీ అత్యధిక సంఖ్యలో గుమిగూడి పోలీసువ్యాన్లకు, సబ్‌డివిజన్ ఆఫీసు కార్యాలయానికి నిప్పంటించారని, ఫ్యాక్టరీలోని ఒక భాగానికి నిప్పంటించడానికి ప్రయత్నించారని పోలీసులు చెప్పారు. అటు పిమ్మట పోలీసులు ప్రదర్శకులపై బాష్పవాయువు ప్రయోగం జరిపి కాల్పులు జరిపారట.

ఈ సంఘటన సందర్భంగా 60 మందికిపైగా అరెస్టు చేయబడ్డారు.

ఆ తెల్లవారుజామున ఫ్యాక్టరీ ఆవరణలో అల్లర్లు జరుగుతూ వుండగా, బయట దాదాపు 8 వేలమంది ఫ్యాక్టరీ కార్మికులు పోలీసులపై రాళ్ళు విసరడం ప్రారంభించారని, పోలీసులు వారిపై మరిన్ని బాష్పవాయువు ప్రయోగం జరిపారని, కొందరిని అరెస్టు చేశారని తెలుస్తున్నది.

పిమ్మట పరిస్థితి సద్దుమణిగి పరిస్థితి అదుపులోకి వచ్చింది.

మరో అమెరికా పౌరుడు షిరా అంతరిక్షయానం

ఆరుసార్లు భూప్రదక్షిణంచేసి సురక్షితంగా రాక

కేప్ కానవెరాల్, అక్టోబరు 2

అంతరిక్షంలోకి అమెరికా నేడు మానవునితోసహా రోదసీ నౌక సిగ్మా 7 ను పంపింది. అంతరిక్ష యాత్రికునిపేరు వాల్టర్ షిరా. ఈ నౌక భూమిచుట్టూ ఆరుసార్లు ప్రదక్షిణ చేసింది. షిరా సురక్షితంగా పసిఫిక్ సముద్రంలో దిగాడు.

అమెరికా చేసిన రోదసీ యాత్రల్లో ఇదే అత్యంతదూరంగలది. మొదట్లో అనుకున్న ప్రకారం సకాలంలో ఈ ప్రయోగాన్ని అమెరికా చేయగలిగింది.

అంతరిక్షనౌక బయలు దేరిన 10 నిమిషాల్లో భూమిమండి పూర్తిమైళ్ళ ఎత్తున రోదసిలోకి వెళ్ళిపోయింది.

భూమి చుట్టూ 7 ప్రదక్షిణాలకు సూచన చేసినదే ఏర్పాట్లు చేయబడి ఉన్నాయని ప్రకటన వెలువడింది.

అంతరిక్షంలోవుండి "అంతా సక్రమంగానే ఉంది. నాకెక్కడా హాయిగా

(మిగతా 5వ పేజీలో)

సురక్షితంగా భువికి షిరా రాక

కేప్ కానవెరాల్, అక్టోబరు 3

అంతరిక్షంలోకి అమెరికా నేడు పంపిన అయిదవ రోదసీయాత్రికుడు వాల్టర్ షిరా భూమిచుట్టూ జయప్రదంగా ప్రదక్షిణలుజరిపివచ్చి క్షేమంగా క్రిందికి దిగాడు. భూమిచుట్టూ ఆయన తొమ్మిది గంటలపాటుతిరిగాడు. తన కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమెరికా నౌకాశ్రయానికి చెందిన నౌకపైన ఆయన సజ్జుగా ఎక్కాడు. ఈ నూతన పసిఫిక్ మహాసముద్రంలో మిడ్‌వే దీవికి సమీపంలో దిగాడు.

రోదసి యాత్రికుడు షిరాను నౌకపై వచ్చేందుకుని విమాన వాహక నౌక "కియర్సేజ్"కు చెందిన హెలికాప్టర్ ఆయన దిగినచోటకు వెళ్ళింది గాని, నౌకా శాఖకు చెందిన వాడవడంవల్ల షిరా తనను "కియర్సేజ్" నౌక మాత్రమే తీసుకువెళ్ళాలని కోరాడు. "నేను నౌకపైకి రావగ్గా" అని అన్నారు. దానికి కెప్టెన్ "ఓకే కుర్రవాడా" అని బదులిచ్చారు. ఆయనతో పాటు ఆయన యాత్రల్ని చేసే వస్త్రాలు ధరించి వున్నారు. షిరా తన వస్త్రాలు ధరించి వున్నారు. ఆయన తన నౌకపైకి వచ్చేశారు. మొదట్లో ఆయన ఆరోగ్యం బాగుగా వున్నట్లు అధికారులు ప్రకటించారు. కమాండర్ షిరా మొత్తం 176 మైళ్ళవరకూ వెళ్ళగలిగాడు. ఇందులోనూ అమెరికన్ రోదసీ యాత్రికుడు సాధించిన గరిష్ట యాత్ర ఇది.

ఈ సంవత్సరంలో నే హిందూ మహాసముద్రంలో పర్యటన జరుపుతున్న ఒక నౌకకు సిగ్మా-7 రోదసీనౌక కనిపించినది, యీ రోదసీ నౌక భద్రతా సందేశాలు పంపుతుంటం పుందని వార్తలు తెలుపుతున్నాయి.

రోదసి యాత్రలో వున్నప్పుడు షిరా పైనుండి క్రిందికి వార్తలు పంపడానికి, ఇతర అనేక పరీక్షలు జరుపుకోడానికి మధ్య వ్యవధిలో తినడానికి కూడా వీలు చిక్కింది. భూమి ఆకర్షణ శక్తి లేకపోవడం వల్ల ఆయన ఆహారం తీసుకోవడం కష్టమైపోయింది.

విశాలాంధ్ర

మిసిసిపి

ప్రకృతిని జయించడంలో మానవుడు అమోఘప్రజ్ఞను సంపాదించాడు. అయినా, మానవత్వంలో గల పశుత్వం ఇంకా అంతరించలేదు. దాన్ని అంత మొందించగల శక్తి పెట్టుబడిదారీ విధానానికి క్షీణించింది.

పెట్టుబడిదారీ ప్రపంచంలో కల్లా అద్వితీయ సాంకేతిక విజ్ఞానాన్ని కలిగింది అమెరికా. అమెరికాపౌరుడు షెర్రా జయప్రదంగా అంతరిక్షయానం చేసి దిగిపచ్చాడొకవైపు ఒక నీగ్రో విద్యార్థిని తెల్లవాడితోపాటు చదువుకునేందుకు వీలులేదన్న పోరాటం సాగుతోంది మరోవైపు. ఈ నిదర్శనమే చాలు మొదటి వాక్యాల సత్యాన్ని గుర్తించేందుకు.

"స్వేచ్ఛాప్రపంచా"నికి అమెరికాది నాయకత్వం అని అహోరాత్రుళ్ళూ మొగిపోతూంటుంది 'వాయిస్ ఆఫ్ అమెరికా' అన్న రేడియో బాకా. అతినీచస్థాయిని నగ్నంగా శ్వేతజాతి దురహంకారాన్ని ప్రదర్శిస్తున్నది దక్షిణాఫ్రికా. జాతివివక్షను అమెరికాలో చట్టంగుర్తించదు. అందుకు విరుద్ధమైన శాసనం 1954 నుండే అమల్లోవుంది. దక్షిణాఫ్రికాలో అలాగాదు. జాతివివక్షను పెంపొందించేందుకే చటాలున్నాయి. అయితేనేమి? ఆచరణలో అటు ఉత్తర అమెరికా దక్షిణ భాగంలోనూ, ఇటు దక్షిణాఫ్రికాలోనూ అమలు జరుగుతున్నదొకటేపద్ధతి. అదే రంగు భేదాన్నిబట్టి తోటిమానవులను బానిసలనుగాచూసే శ్వేత జాతి దురహంకార పద్ధతి. ఒకచోట వివక్షాచట్టంవున్నా మరొకచోట అందుకు విరుద్ధమైనచట్టంవున్నా రెండింటా ఆచరణ ఒకేస్థాయి నున్నది.

అత్యంత ఆధునిక విజ్ఞానం కలిగి, సిరిసంపదలతో తులతూగుతున్న అమెరికాలో యీ అటవీతత్వం ఇంకా వర్ధిల్లడమేమిటి? మధ్యయుగాలనాటి మానసిక తత్వం ఇంకా మనుషుల్ని ఆక్రడ పీడించుకు తినడమేమిటి? పైకిచూస్తే ఆశ్చర్యకరమే. అయినా ఆ విధానంలో గల వైరుధ్యమే అలాంటిది.

అందరు మానవులకూ స్వేచ్ఛా వివాదాన్ని అబ్రహాం లింకన్ ఏనాడో చాటాడె? అమెరికా కళాశాలల్లో నీగ్రోజాతి వివక్ష పనికిరాదని ఆ దేశపు అత్యున్నత న్యాయస్థానం 1954 లో తీర్పు చెప్పిందే? అయినా ఇంతకాలం తెలజాతి పిల్లలతోపాటు నలజాతి పిల్లలు బడిలో కూర్చునేందుకే అవకాశం కలగకపోవడం ఎంత సిగ్గుచేటు? అందుకొసం గతంలో లిటిల్ రాక్‌లో పెద్ద ప్రతిఘటనా, గలాటాచెలరేగగా నేడుమిసిసిపీలో అటువంటిదే మళ్లీ జరగడమా? రాష్ట్ర గవర్నరే కేంద్ర చట్టాన్ని ధిక్కరించడానికి సిద్ధమవగా, కేంద్ర ప్రభుత్వ బలగాలు అతన్ని అదుపులో వుంచడానికి పూనుకోవడమా? ఒక్క నీగ్రో కుర్రవాడు కళాశాలలోచెర్చుకునేవిషయంలో విశ్వవిద్యాలయ ఆవరణలో సాయుధ శక్తులకాపలాలూ, శ్వేతజాతి దురహంకారుల కాల్పులూ జరగడమా? అందుకు ఇద్దరు బలిగావడమా? ఎంత విషాదకర పరిస్థితులున్నాయి అమిసిసిపిలో?

ఈమధ్య ఒక నీగ్రో విద్యార్థి సాహసించి కళాశాలలో చేరితే అతన్ని విచ్ఛిన్నప్రతికి పంపిండట మిసిసిపి మరొక విద్యార్థి అలాగే సాహసించి చేరితే అతనిపై ఒక తప్పుడు కేసును బనాయించి ఏడేళ్ళ కఠిన శిక్షకు గురిచేసిందట. ఇప్పుడు అటువంటి వీరోచిత సాహసానికి హనుమంతు లలిపిన మరొకసారి గుర్తుచేస్తోంది.

లను బద్దలుగొట్టి అమెరికాతెచ్చుకున్న బంగారు పతకాల్లో ఏటేటా ఎక్కువ భాగాన్ని సాధించిపెట్టేవారు నీగ్రోలు. ఆ నీగ్రోలను యింత చిన్నచూపు చూస్తే అమెరికా ప్రపంచంలో యెంత పెద్ద కబుర్లుచెప్పి ఏమిటిప్రయోజనం?

ఒక మిసిసిపి అన్న మాటేమిటి? దక్షిణాది రాష్ట్రాలేసన్నదేమిటి? అంతనగ్నంగా కాకపోయినా అమెరికా అంతటాలేదా యీ వివక్ష? ఎక్కడి మాటో ఎందుకు? ఐక్యరాజ్యసమితి కార్యాలయానికి నిలయంగావున్న న్యూయార్కులో లేదా యీ వివక్ష? పన రాయబార కార్యాలయ సిబ్బందితోసహా ఎందరెందరు శ్వేతేతర జాతీయులు అక్కడ ఇబ్బందులపాలు కాలేదు? అవమానాలను భరించలేదు? కొత్తగా స్వాతంత్ర్యాలను పొందిన ఆఫ్రికాదేశాలకు చెందిన రాయబార కార్యాలయాల వారనేకులు యీ విషయంలో తాము అనుభవిస్తున్న అవమానానికి అసమ్మతినికూడా తెలియజేశారుగదా?

కనుక యీరోజు మెరిడిత్ అనే నీగ్రోయువకుణ్ణి క్లాసులో కూర్చోపెట్టడానికి అధ్యక్షుడు కెన్నెడీ ఒక గట్టిచర్యనే తినుకోవచ్చు. కాని, అంతటితో యీ జాడ్యం వదిలేదేశ కనుపించడం లేదు. గతంలో ఒకసారి ప్రతిష్ఠ కోసం అప్పటి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తాత్కాలికంగా యీజాతి వివక్షావిధానానికి వ్యతిరేకంగా ఒక చర్యతీసుకున్నాడు. కాని ఆ చర్య ఆనాటితోనే అంతమొందింది.

తోటి మానవులను నీచంగా పరిగణించే పశుప్రవృత్తి మచ్చుకైనా దొరకదు సోవియట్ యూనియన్‌లో. అది ఆత్యంతాభివృద్ధిని సాధించిన దేశమవడమేగాదు కారణం? అంతకంటే తక్కువ అభివృద్ధిని సాధించిన దేశాలు చాలా వున్నాయి సోషలిస్తు శిబిరంలో. అందులో ఏ దేశంలోనూ లేదు యీ వివక్ష. కాగితంమీదనే కాదు, ఆచరణలో సహితం కలికానికైనా యీ కల్మషం కానరాదు. అదే ఆ విధానంలో గల ఔన్నత్యం. అందుకే మానవుల పాలిట మహోన్నతమైన వ్యవస్థగా పరిగణించబడుతోంది సోషలిజం. అన్ని రంగాలలోవలెనే సాంఘికరంగంలోకూడా మానవతను మహోదాత్తస్థాయికి చేర్చ కలిగింది సోషలిజమేనని మిసిసిపి మరొకసారి గుర్తుచేస్తోంది.



రాష్ట్ర వైజ్ఞానిక దళం కార్యక్రమాలు

6-10-62 తాడేపల్లిగూడెం
7-10-62 మాచర్ల
11-10-62 టి. గూరవరం
13-10-62 చింతపల్లి బ్లాకు ఇట్లు,
ఆర్గనైజరు.
సుంకర సత్యనారాయణ,

యెమెన్‌లో రాజకుటుంబం ఆస్తిపాస్తుల జప్తు

నూతన రిపబ్లిక్ ప్రభుత్వం ఉత్తరువులు ఇచ్చినట్లు "సానా" రేడియో

ఏడెన్, అక్టోబర్ 8

నిన్న ఐక్యఆరబ్ రిపబ్లిక్‌లో దిగిన సౌదీ అరేబియా విమానాన్ని యెమెన్‌కు సంపలసినదిగా నూతన యెమెన్ ప్రభుత్వం ఐక్యఆరబ్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని నేడు కోరిందని సానా రేడియో తెలిపింది.

ఇటీవలనే విప్లవాగ్నిలో బుగ్గిపాలైన రాజకుటుంబానికి చెందిన ఆస్తిపాస్తు లన్నింటినీ జప్తు చేసేందుకు కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని సానా రేడియో తెలిపింది. సానా, హైజ్, హుదియాద్‌లలో రాజకుటుంబపు ఆస్తిపాస్తుల్ని లెక్కకట్టేందుకు మూడు కమిటీలు నియమింపబడ్డాయని తెలిపింది.

సౌదీ అరేబియా విమానంలోని ముగ్గురు వైమానికులకు, సౌదీ అరేబియా-యెమెన్ మధ్యనున్న సరిహద్దులపై బాంబులు వేయవలసిందిగా సౌదీ అరేబియా అధికారులు ఉత్తర్వులిచ్చారని, తీరా ఈ విమానం చెడిపోయి ఈజిప్టులో దిగవలసివచ్చిందని, యీ ముగ్గురు వైమానికులు ఈ జిప్టుకు తమకు రాజకీయాశ్రయం యివ్వవలసిందిగా కోరారని పశ్చిమాసియా వార్తా సంస్థ గతరాత్రి ప్రకటించింది.

సౌదీ అరేబియా విమానాన్ని, అందులోని మందుగుండు సామగ్రిని తనకు అప్పగించవలసిందిగా యెమెన్ రిపబ్లిక్ ప్రభుత్వం కోరింది.

సానా, హుదియాద్, తైజ్ పట్టణాలలోని సౌదీ అరేబియా బ్యాంకు లన్నింటిని మూసివేసుకోవలసిందిగా యెమెన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని కూడా సానా రేడియో ప్రకటించింది.

జనం ఉద్రేకంలో బ్యాంకులన్నీ ధ్వంసం చేయకుండా ఉండేందుకే నిమిత్తం ప్రభుత్వం ఆ బ్యాంకులవద్ద గస్తీ పైనికులను ఏర్పాటు చేసింది.

యెమెన్‌కు చెందిన నౌకలన్నింటిని, ఉత్తరోత్తరా ఉత్తర్వు లందేవరకూ స్వాధీనంలో వుంచుకోవలసిందిగా ప్రభుత్వం హుదియాద్‌వద్దనున్న సైనికాధికార వర్గానికి అధికారాలిచ్చింది.

తనను బలపరుస్తున్నాయని "యెమెన్ ఉత్తరాధికారియైన ఇమామ్ హసన్" ఒక ప్రకటన చేశాడని చెప్పింది. యెమెన్ రాజధాని నగరం సానాను ఇమామ్ అనుకూల సేనలు త్వరలోనే చుట్టుముట్టనున్నాయని ఆ ప్రకటన బెదిరించింది.

"సానా"ను పట్టుకుంటామని ఇమామ్ హసన్

అమ్మాన్, అక్టోబరు 4

జోర్డాన్ రాజధానియైన అమ్మాన్‌లోని మాజీ యెమెన్ దౌత్య కార్యాలయం (ఇది రాజు ఇమామ్ పాలనలో ఏర్పాటుచేయబడినది) నేడొక ప్రకటన చేస్తూ, యెమెన్‌లోని ఉత్తరి-తూర్పు ప్రాంతాల్లోని తెగలు తమకు బలపరుస్తున్నాయని "యెమెన్ ఉత్తరాధికారియైన ఇమామ్ హసన్" ఒక ప్రకటన చేశాడని చెప్పింది. యెమెన్ రాజధాని నగరం సానాను ఇమామ్ అనుకూల సేనలు త్వరలోనే చుట్టుముట్టనున్నాయని ఆ ప్రకటన బెదిరించింది.

యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు కెన్నెడీ

వాషింగ్టన్, అక్టోబరు 4

యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షుడు కెన్నెడీ అని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడు ప్రకటించారు. ఆ దేశపు ప్రధానమంత్రి ఆ పదవిని చేపట్టారని ఆయన అన్నారు.

"సానా" రేడియో

సానా, అక్టోబరు 4

యెమెన్ రిపబ్లిక్ అధ్యక్షుడుగా అబ్దుల్ రహ్మాన్ ఆల్ బైదానీ నియమితుడైనట్లు సానా రేడియో ప్రకటించింది.

యు. పి. భూమిశిస్తు బిల్లు: మరో 72 మంది అరెస్టు

లక్నో, అక్టోబరు 3

ఉత్తర ప్రదేశ్ కౌన్సిల్ భవనం ముందు భూమిశిస్తు బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుపుతున్న జనసంఘ సభ్యులు 72 మందిని పోలీసులు నేడు అరెస్టు చేశారు. దీనితో ఇప్పటికి అరెస్టు అయిన వారి సంఖ్య 188 అయ్యింది.

శాసనసభలో జనసంఘ సభ్యుడైన శ్రీ పురాణ్‌లాల్ ఈ నెల 1న అరెస్టు చేయబడి, జిల్లా జైల్లో ఉంచబడ్డాడు. లక్నో జిల్లా మేజిస్ట్రేట్ తనకు తెలియజేశారని స్పీకర్ మదన్ మోహన్ వర్మ నేడు ప్రదేశ్ శాసనసభలో తెలియజేశారు.

ఈ సమస్యపై శాసన సభలో మరో జనసంఘ సభ్యుడు ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని స్పీకరు త్రోసిపేశారు.

మద్రాసు రాష్ట్రంలో లారీల సమ్మె విరమణ

లారీ యజమానుల నిర్ణయం

మద్రాసు, అక్టోబరు 3

మోటారు బండ్లపై పన్ను పెంపుదలకు వ్యతిరేకంగా ప్రారంభించిన 3 రోజులపాటు నడిపిన సమ్మెను లారీల యజమానులు నేటి సాయంత్రంనుంచి విరమించారు.

మద్రాసు రాష్ట్ర లారీ యజమానుల సంఘ కార్య నిర్వాహక వర్గంవారు నేడిక్కడ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. లారీలను తిరిగి నడపాలని కూడా వారు నిర్ణయించారు.

లారీ యజమానుల తరఫున ఒక ప్రతినిధి వర్గం నేటిఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, ఆర్థిక మంత్రి భక్తవత్సలంగార్లను కలుసుకొని తమ ఇబ్బందులను వివరించారు. సమ్మెను విరమించి, తమ ఇబ్బందులను సానుభూతిగా తెలుపుతూ ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం సమర్పించవలసిందిగా ఆయిన్నరూ సలహా యిచ్చారు.

మోటారు వాహనాలపై పెంచిన పన్నుకు వ్యతిరేకంగా లారీ యజమానులు సెప్టెంబర్ 30 అర్ధరాత్రినుండి సమ్మెకు పిలుపు యిచ్చిన విషయం పాఠకులకు తెలిసింది.

మధ్యప్రదేశ్‌లో 11 వేల లారీలసమ్మె

ఇండోర్, అక్టోబరు 3

కొత్తగా లారీలపై విధించినపన్నుకు వ్యతిరేకంగా మధ్యప్రదేశ్ మోటార్ యూనియన్ కాంగ్రెస్ ప్రారంభించిన రాష్ట్ర వ్యాపితసమ్మె నేటితో మూడవ రోజుకు చేరుకున్నది.

రాష్ట్రమంతటా సమ్మె విజయవంతంగా జరుగుతున్నదని, యితర రాష్ట్రాలనుంచి కనీసం ఒక లారీయైనా రాష్ట్రంలోకి రాలేదని మధ్యప్రదేశ్ మోటార్ యూనియన్ కాంగ్రెస్ ప్రాంతీయ కమిటీ నేడొక పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతోంది.

అక్టోబరు 6న ఇండోర్ మండలం అంతటా లారీలపై పన్నుకు వ్యతిరేకనిరసనోత్సవం జరపాలని కమిటీ నిర్ణయం చేసింది.

మోటారు వాహనాలపై పన్నుటానికి వ్యతిరేకంగా మధ్యప్రదేశ్ మోటార్ యూనియన్ కాంగ్రెస్ ప్రారంభించిన సమ్మెవల్ల రాష్ట్ర మంతటా మూడవ నాడు కూడా మోటారు వాహనాలు సమ్మెలో పాల్గొన్నాయి రాష్ట్రమంతటా దాదాపు 11 వేలలారీలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయి. రోజుకు దాదాపు 20 లక్షల మంకులు నష్టపోవాడా ఈసమ్మె కొనసాగుతోంది.

భూమిశిస్తు పెంపకం పరిణామాలకు సిద్ధపడివుండాలి

నాల్గవ జిల్లాకలెక్టర్ల వార్షిక సమావేశంలో ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రుల హెచ్చరిక

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 4

అదనపు భూమిశిస్తు బిలుపలన పరిసితులను ఎప్పటికప్పుడు గమనించుతూ, ప్రభుత్వానికి తగినట్లు సహాయపడవలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారలు జిల్లా కలెక్టర్ల సమావేశంలో కోరారు.

శిస్తులకు వ్యతిరేక ఆందోళన కార్యక్రమాల దృష్ట్యా కలెక్టర్లు అప్రమత్తులై వుండాలని వారు అన్నారు.

ఆంధ్రప్రదేశ్ జిల్లాకలెక్టర్ల నాల్గవ వార్షిక సమావేశాన్ని రాష్ట్రగవర్నరు శ్రీ నగేష్ నేడు ప్రారంభించారు. సమావేశానికి రెవిన్యూశాఖామంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

మనదేశంలో ప్రజలు నేడు తమ పరిస్థితుల యెడల అసంతృప్తితోలిగి తమ సమస్యలను మెరుగుపరచుకోవాలనే ఆకాంక్షతో వున్నారన్న వాస్తవాన్ని పరిపాలనా బాధ్యతలను నిర్వహించుతున్నవారు గుర్తించాలని గవర్నరు తమ ప్రసంగంలో అన్నారు.

ప్రజలతో వ్యవహరించేటప్పుడు ఏనేవో తార్కిక సూత్రాల ప్రకారం ఆలోచించితే లాభంలేదని, మనుష్యులు ఉద్రేకాలను, వారివారి సమస్యలను, ఆశయాలను మనస్సులో పెట్టుకొని నిర్ణయాలు చేయాలని ఆయనఅన్నారు.

సమావేశం జూబ్లీ హాలులో జరుగుతున్నది. పరోక్ష రెండు రోజులపాటు ఈ సమావేశం జరుగుతుంది.

అనుకోని ఘటనలు జరిగాయని సాకుచెప్పి లాభంలేదని, కారణాలేవాడు,అనుకోకుండాపిల్లవాడురోడ్డుకు అడ్డంగా వచ్చాడంటే ఎవరూ మెచ్చరని శ్రీ నగేష్ అన్నారు.

కలెక్టరు తాను ఆదేశాలను జారీచేసే వాడిని మాత్రమే అనుకోనడం పొరపాటు అని, అతను ప్రజలను విశ్వాసపరిచేవాడుగాను, వారి స్నేహితుడుగాను వుండాలని అన్నారు.

తమ ప్రవర్తనలో కలెక్టర్లు న్యాయాన్ని, అణకువను కలిగివుండవలసిన అవసరాన్ని గురించి గవర్నరు చెబుతూ, వారికివ్యతిరేక అధికారం, హోదా వ్యక్తిత్వమయినవి కావని గుర్తుంచుకోవాలని అన్నారు.

ఏదయినా వివాదం ఏర్పడితే కలెక్టరు తాను స్వయంగా పోయి చూసి న్యాయ నిర్ణయం చేసే పద్ధతిని అనుసరించాలినాని, క్రింది రిపోర్టులను వింటూ కూర్చోకూడదని ఆయన సలహా యిచ్చారు.

శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు:

అదనపు భూమిశిస్తు బిల్లుపై శాసన సభలోను, మండలిలోను జరిగిన చర్చను మీరు దృష్టిలోవుంచుకోనండి. దీనిపై మీ జిల్లాలో ఏర్పడే పరిస్థితులను గమనించండి. ఆందోళన చేసే కార్యక్రమ మొకటి వున్నది. దాని విషయంలో మనం సరిగ్గా ప్రవర్తించాలి. సమస్యను సరిగ్గా ఎదుర్కొనవలసిన అవసరమున్నది. ప్రస్తుతమాదించబడ్డ చట్టం ఎక్కడయినా కష్టం కలిగించితే దానిని ప్రభుత్వ దృష్టికి తీసుకరావడంలో మీరు వెనకముందు లాడవద్దు.

భూమిలేని రీలకు భూమి యిచ్చే కార్యక్రమానికి ప్రభుత్వం చాలప్రాధాన్యత ఇస్తున్నదని, అయితే ఈ కార్యక్రమం సరిగ్గా జరగలేదని వప్పుకోవాలి అని శ్రీ రామచంద్రారెడ్డిగా రన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపాలు, భూమి సేకరణలో వున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. ఈ సమస్యను పరిష్కరించడంలో అనుసరించవలసిన విధానాలలోను, ఆచరణలోను చాల చిక్కులున్నాయని ఆయన అన్నారు.

తమ ఉపన్యాసంచివరలో దండుగమారి భూముల విషయం ప్రస్తావించి చాల సందర్భాలలో దుబారా జరుగుతున్నదని అన్నారు.

జిల్లా కార్యనిర్వాహక వర్గ అధిపతులుగా యీ దుబారాను అరికట్టవలసిన బాధ్యత కలెక్టర్లపై చాలవరకు వున్నదని ఆయన తెలియపరిచారు.

అంతకుముందు గవర్నరు ప్రారంభోపన్యాసం చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగా రిలా అన్నారు:

ఈమధ్య పెంచిన అదనపు శిస్తులను సమావేశపు ఎజండాలో చేర్చకపోయినా కూడా కలెక్టరు ఈ విషయమై అవసరమైనప్పుడు ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయడానికి సిద్ధంగా వుండాలనికోరుతున్నారు. అదనపు శిస్తు ఆందోళనలన్నీ పెరిగిపోకుండా ఘటనల గురించి ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయాలి.

జిల్లా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలతో కలెక్టర్లకున్న సంబంధాలను గుర్తుకుతెచ్చి వాటిని సరిగా నిర్వహించవలసినదిగా సంజీవరెడ్డి కలెక్టర్లకు సూచించారు. మండలాధ్యక్షులు జిల్లాస్థాయిలో పరిష్కారం కావలసినవిగా వుంటున్నాయని ఆయన అన్నారు.

పరిపాలనా వ్యవహారాలలో అనుభవంగల సీనియర్ సెక్రటేరియట్ ఉద్యోగులను కలెక్టర్లుగా జిల్లాలకు పంపాలనే ఆలోచన తనకున్నదని, అందువలన క్రొత్తవారికి మంచి అనుభవం కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. అయితే బదిలీలు ఈ విద్యాసంవత్సరం తరువాతనే ప్రారంభిస్తామని అన్నారు. (సి. వి.)

మిరాజ్ కర్

(1 వ పేజీ తరువాయి)

సభ నట్లు మానిన ప్రాధాన్యత ఎటువంటిదో బోధపడింది."

శాంతి సమస్య ప్రధాన సమస్య

"కార్మికులకు, తమ డైనందిన సమస్యలపై నెహ్రూ ప్రభుత్వంతో పోట్లాట ఉండొచ్చు. కాని నిరాయుధీకరణ శాంతిలాంటి సమస్యలు ముందుకొచ్చినప్పుడు ప్రతివాడూ తాను శాంతికి అనుకూలమని, యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నానని ప్రకటించాలి. ఈ సత్యాన్ని మరువరాదు.

గత రెండు ప్రపంచ యుద్ధాలలోను కల్గిన తీవ్ర నష్టాలు భారతదేశానికి అనుభవం లేదు. కాని ఈరోజున అణ్వాయుధాల తీవ్ర విధ్వంసక శక్తివల్ల ఈ తరహా యుద్ధమే వస్తే భారతదేశం ఆ వినాశనం నుండి తప్పించుకోగలదా అన్నది అనుమానం. భారతదేశం యీ తరహా యుద్ధంలో పాల్గొనకపోయినా యిది తప్పనిసరి. ఈసారి యుద్ధంలో ఏదైనా ఒక ప్రత్యేక దేశంపై అణ్వస్త్రాలు ప్రయోగింపబడ్డప్పుడు దాని ప్రభావం ఆ ఒక్క దేశానికే పరిమితంకాదు. ఇరుగు పొరుగు దేశాలకు, ప్రాంతాలకూ ఆ విషఫలితం సోకుతుంది. అందువల్ల నే నేడు ఎప్పటికంటే కూడా నిరాయుధీకరణ సమస్య ప్రపంచ ప్రజలందరిని ఆందోళపరచేదిగా ముందుకువొచ్చింది.

నిరాయుధీకరణ సంఘ కృషి

"ఈ సందర్భంగానే భారత నిరాయుధీకరణ, శాంతిసంఘం అన్నిరకాల అణ్వస్త్రాల ఉత్పత్తిని నిలిపివేయాలని డిమాండ్ చేస్తోంది. ఇప్పుడున్న అణుబాంబు నిల్వలన్నింటిని సముద్రంలో పారవేసి ఇకమీదట వాటి ఉత్పత్తిని నిలిపివేయాలంటూ కచ్చితంగా ఒప్పందంపై సంతకాలు చేయడానికి సిద్ధంగా వున్నానని సోవియట్ సమ్మతం చేసింది. కాని ఇంతటి విస్పష్ట ప్రకటన, ఇట్టి అరమరికలులేని ప్రకటన అమెరికా, తదితర పశ్చిమరాజ్యాలనుండి రాలేదు.

"నిరాయుధీకరణఅవసరమేననిఅమెరికా, రష్యాలు రెంటూ చెపుతున్నాయి కాని నిరాయుధీకరణ కంట్రోల్ పర్యవేక్షణలసమస్యపై దర్పల్లోప్రతిష్టంభన ఏర్పడింది. ఈ విషయమై సోవియట్, చెప్పేదేమిటంటే ప్రపంచంలోఏయూల ఎటువంటి అణుపరీక్షలుజరిగినా దాన్ని పసికట్టగల సాధనాలను కూడా శాస్త్రవిజ్ఞానం కనిపెట్టిందని, అందువల్ల ఒక దేశపు అధికారయివచ్చి మరో దేశంలో పర్యవేక్షణ, కంట్రోళ్ళ పేరుతో వచ్చి వుండడం అవసరమని, అది గూఢచారిత్వానికి మాత్రమే దారితీస్తుందని చెప్పింది. కాగా అమెరికా ధోరణి ఎలా వుందంటే అసలు ఒప్పందంపై సంతకాలు చేయకుండా తప్పించుకునే దృష్టితో కంట్రోళ్ళు కావాలని, సర్వేక్షణ అవసరమని పట్టుబడుతోంది. ఈ సమస్య ఇలా ప్రతిష్టంభనలో చిక్కుకొనగా ఈ సమయంలో భారతదేశం, తదితర తటస్థదేశాలు కలసి ఒకసూచనచేశాయి. తటస్థదేశాల ప్రతినిధులుగల కంట్రోల్ కమిషన్ ఉండాలన్న సూచనను సోవియటు అంగీకరించింది. కాని అమెరికా నిరాకరించింది.

"అణ్వస్త్ర పాటవపరీక్షలనునిషేధించాలనిభారతీయకమిటీకోరుతున్నది. కాని పరీక్షలవలన ప్రసుతమున్న భయంకరమైన ఆయుధాలను మరింత సమర్థవంతంచేసి అణ్వస్త్ర వినాశన సామర్థ్యాన్ని మరింతి పెంపొందించుతున్నారు.

సోవియటు యూనియన్ రెండు సంవత్సరాలపాటు ఏకపక్షంగా అణ్వస్త్ర పాటవపరీక్షల నిలుపుదల చేశింది. కాని ఇంతలో అమెరికా ఆ పరిస్థితులవలన తగిలి ఈ పరీక్షలను కొనసాగించవలసి రాకతప్పలేదు.

అమెరికా ఏనాడు గూడా ఏకపక్షంగా పరీక్షలనిలుపుదల చేయడానికి అంగీకరించలేదు.

ఈ నాడుగూడా రష్యా వెంటనే అన్నిరకాల అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేసి వప్పందంపై సంతకాలు చేయడానికి సిద్ధంగావున్నది.

"ఇతర దేశాలలోవున్న మనిషి స్థావరాలను వెంటనే నిర్మూలనచేయాలనిభారతీయ కమిటీ కోరుతున్నది ప్రపంచమంతటా వివిధ దేశాలలో అమెరికా 420 మనిషి స్థావరాలను కలిగివున్నది. రష్యాకు అటువంటి మనిషి స్థావరాలు ఏమీ ఎక్కడాలేవు. తాను సామ్రాజ్యవాద దేశంకాక, సోషలిజాన్ని వరించిన దేశం కనుకనుకనే సోవియట్ యూనియన్‌కు అటువంటి అవసరం లేదు.

శ్రీ మిరాజ్‌కర్ ఇంకా ఈ క్రింది విధంగా తెలియజేశారు:

ఇప్పుడు అణ్వస్త్రాలను తయారుచేయుచున్నవి దేశాలకు ప్రతి సందర్భంలోనూ ఒక్కొక్క దేశానికి అనుపేక్షలు రూపాయలకు పైగా ఖర్చు అవుతున్నాయని ఐక్యరాజ్యసమితి కమిటీ అంటున్నారు. నిరాయుధీకరణ సాధించబడినట్లయితే ఈ మొత్తంలోంచి ఆసియా-ఆఫ్రికా దేశాలు పుష్కలంగా స్వాతంత్ర్యం పొందిన బహుళ దేశాల అభివృద్ధికి వినియోగించవచ్చును.

శ్రీ మిరాజ్‌కర్ ప్రసంగం తరువాత హైదరాబాద్ కమిటీ కార్యదర్శి అయిన శ్రీనివాస లాహోటీ ప్రసంగించారు. (వి. వి.)

రాజాజీకి అభినందనలు

స్వతంత్రపార్టీ కార్యవర్గ తీర్మానం

నెల్లూరు, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యనిర్వాహకవర్గం శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతను ఇక్కడి సమావేశమై శ్రీ రాజగోపాలాచారి శాంతి యాత్రను "విరయాత్ర"గా ప్రకటించింది.

అణుధూళినుండి మానవాళిని కాపాడవలసిందిగా అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేయడానికై శ్రీ రాజగోపాలాచారి ప్రభృతులు విదేశాలలో పర్యటించుతున్న విషయం పాఠకులకు విదితమే.

ప్రత్యేక ఆహ్వానంపై స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. జి. రంగాకూడ సభకు హాజరయ్యారు.

మరొక తీర్మానంలో శ్రీ రంగాను గెల్పించిన చిత్తూరు ప్రజలను అభినందించారు.

రైతుల సంక్షేమాన్ని, ఆహారధిక్కోత్పత్తిని ప్రభుత్వం కోరుతున్నపక్షంలో అధిక పన్నుల చట్టాన్ని విరమించుకోవాలని తీర్మానించారు.

శ్రీ పళ్ళంరాజు మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ మరో తీర్మానం చేశారు.

ప్రిన్సిపాల్స్ బదిలీలకు విద్యార్థినుల వ్యతిరేక సమ్మె

కాన్పూర్, అక్టోబర్ 3

తన ఉద్యోగ ధర్మం నిర్వహిస్తున్న ఒక పోలీసును అటకాయించి, కొట్టారన్న మిషపై నగర పోలీసులు నేడు 9 మంది విద్యార్థులను అరెస్టు చేశారు.

నగరంలో 4 స్త్రీల కళాశాలల విద్యార్థినులు తమ కళాశాలల ప్రిన్సిపాల్స్ బదిలీలకు వ్యతిరేకంగా గత సెప్టెంబరు 27 నుంచి సమ్మె చేస్తున్నారు. ఈ విద్యార్థినుల సమ్మెకు సానుభూతి మూపురూ నందలాది విద్యార్థులు నేడొక ఊరేగింపు తీసి, నగరంలోని కళాశాలన్నిటి ముందు ప్రదర్శనలు జరిపారు. ఆ సందర్భంగా కిల్లల్‌గంజ్ వద్ద తపాలా సంచితో మోటారు సైకిల్‌పై వెడుతున్న ఒక పోలీసును విద్యార్థులు ఆపుచేసి కొట్టారట.

వెంటనే సమీపంలోవున్న కల్నల్‌గంజ్ పోలీస్ స్టేషన్ నుంచి ఒక పోలీసుదళం ఈ సంఘటన జరిగిన ప్రదేశానికి హుటాహుటిని వెళ్ళి, 9 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. అటుపిమ్మట మిగతా విద్యార్థులు ప్రశాంతంగా వెళ్ళిపోయారని తెలుస్తున్నది.

ఉమ్మడిమార్కెట్‌లో బ్రిటన్ చేరికపై లేబర్ పార్టీ తీర్మానం

బ్రిస్టల్, అక్టోబరు 4

బ్రిటన్‌కు దేశీయ, విదేశీయ విధానాలలో సంపూర్ణ స్వేచ్ఛతో వ్యవహరించే అవకాశం లేకపోయినట్లయితే బ్రిటన్ పశ్చిమ యూరప్ ఉమ్మడి మార్కెట్ నుండి వైదొలగాలని నిన్న బ్రిటిష్ లేబర్ పార్టీ వార్షిక మహాసభ ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

అయితే అసలు ఉమ్మడిమార్కెట్లో బ్రిటన్ ఏరకమైన సభ్యత్వమూ స్వీకరించరాదని జేమరతుగా ఖండించాలన్న మరో తీర్మానాన్ని మహాసభ నిరాకరించింది.

మైసూర్ రాష్ట్ర పాత్రికేయ సంఘం విజ్ఞప్తి

బెంగుళూరు, అక్టోబరు 3

మైసూర్ రాష్ట్ర పాత్రికేయుల సంఘ కార్యనిర్వాహక వర్గం నేడిక్కడ అత్యవసర సమావేశం జరిపి, వెంటనే లాకౌట్ రద్దుసేయాలని, చరలద్వారా వివాద పరిష్కారానికి తగిన వాతావరణం సృష్టించాలని, 'ప్రెస్ ఆఫ్ ఇండియా' యజమానులకు విజ్ఞప్తి చేసింది:

యజమానులు లాకౌట్‌ను ఎత్తివేయడానికిగాను సమర్థవంతంగా ప్రయత్నం కలిగించుకోవాలని కార్యవర్గం మహారాష్ట్ర ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసింది.

పన్నులు పెంచేందుకే కాంగ్రెస్‌ను గెల్పించారా?

వనపర్తి బహిరంగసభలో శ్రీ కడియాల గోపాలరావు ప్రశ్న

వనపర్తి, అక్టోబరు 3

పన్నులు పెంచేందుకే కాంగ్రెసును మొన్నటి జనరల్ ఎన్నికలలో గెలిపించారా? అని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ

నవచైనా అంతర్గత ప్రజా జీవితంలో కలిగిన అభ్యుదయ పరిణామాలు

చైనాపై 'ఫెలిక్స్ గ్రీన్' అనే బ్రిటిష్ రచయిత వ్రాసినపుస్తకంపై శ్రీ నంబూద్రిపాద్ సమీక్ష

అక్టోబరు ఒకటవ తేదీ నవచైనా జాతీయ దినోత్సవం. అప్పటికి నవచైనాకు 13 సంవత్సరాలు నిండాయి. చైనాలో కమ్యూన్ల స్థాపన అక్కడి సామాన్యప్రజల జీవిత పరిస్థితులను, కుటుంబ పరిస్థితులనూ విధ్వంసంచేసి వారిని బానిస జీవితానికి నెట్టాయనీ, ఆహారకొరతను నడుకోలేక అక్కడి ప్రజా జీవితం విచ్ఛిన్నమైందనీ యీ మధ్య పరి పరి విధాల ప్రచారాలు సాగాయి. అక్కడ సాధించిన అభివృద్ధి అయినా ప్రజాస్వామ్యం మీదగాక నిరంకుశత్వంమీద ఆధారపడిందని కొందరు రాజకీయ వేత్తలే ప్రచారం సాగించారు. భారత చైనాలమధ్య సంబంధాలు చెడిపినందున అక్కడ ఏమి జరుగుతోందో రాకపోకల ద్వారా తెలుసుకునేందుకు కూడా మన దేశస్థులకు అవకాశం కలగ లేదు. ఈ సందర్భంగా ఒక ఇంగ్లీషు రచయిత 1960 లో చైనాను సందర్శించి, ఐదు నెలలపాటు పర్యటించి రచించిన గ్రంథాన్ని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ యీ వ్యాసంద్వారా అవలోకనం చేశారు. స్థూలంగా నవచైనా పరిస్థితి పరిశీలనకు ఉపకరించుతుందన్న ఉద్దేశంతో యీ రచనను చైనా జాతీయ దిన సందర్భంగా పాఠకులకు అందించుతున్నాం. —సం.

యుద్ధంలో తొలిబలి సత్యంఅని అంటాయి. యుద్ధాన్ని జయప్రదంగా సాగించేందుకు అవసరమయిన మనస్తత్వాన్ని ప్రజల్లో వ్యాపింపచేయడానికి కత్రుపు అనుకూలంగా వున్న వాస్తవవిషయాలు బయటికి పొక్కకుండా అణచివేయడం, అబద్ధాలను ప్రచారం చేయడం లెప్పనిసరి అని అనుకొంటున్నారు.

అదృష్టవశాత్తు భారత చైనాదేశాలు ఒకదానితో ఒకటి యుద్ధం చేయడం లేదు. లడక్ లో అక్కడక్కడా, నేఫా ప్రాంతంలో ఇటీవలా ఘర్షణలు జరిగినా, తాము యుద్ధానికి దిగలని వున్నట్లు ఉభయ ప్రభుత్వాలు ఏనాడు చెప్పడం లేదు. పైగా సంప్రదింపులు ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్నాయి.

అయితే వీటిపన్య మా మా లు సంబంధాలు లేవు. ఉభయపక్షాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ వాతావరణం అలముకొన్నదని అంటే అతిశయోక్తి కాదు. ఫలితంగా సత్యం బలి అయ్యే పరిణామం ప్రారంభమైంది.

చైనాలో సోషలిస్టువ్యవస్థనిర్మాణం ఎలా సాగుతున్నదో ప్రత్యక్షంగా చూచి తెలుసుకోవాలనే ఉత్సాహంతో ఆర్థిక వేత్తలు, ఇతర రంగాలవారు ప్రవేశులయినవారూ కొన్ని కాలంగా చైనాను సందర్శించి వస్తున్నారు.

ఇలా చైనాకు వెళ్ళివచ్చినవారిలో అనేకులు చైనాప్రభుత్వమూ, చైనా ప్రజలు చేస్తున్నదంతా బాగున్నదని ప్రశంసించలేదు. చైనాప్రజాజీవితంలో తాము చూచిన ఏకో ఒక అంశాన్ని వారు చాలా నిశితంగానే విమర్శించారు.

అయితే చైనాలో నాయకులు చేస్తున్న కృషి వీరంబరినీ ముగ్ధులను చేసింది దీన్నిబట్టి భారత దేశంలోకూడ మనం ఏమి చేయగలం, ఏమిచేసి తీరాలి అనే విషయంపై ఏరు కొన్ని నిర్ధారణలకు వచ్చారు.

ఇదంతా నేడు ఆగిపోయింది. చైనాలో ఏమిజరుగుతోందో మనప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి ఎట్టి ప్రయత్నాలు జరగడంలేదు. (ఇది చైనాకుకూడ వర్తిస్తుంది. చైనావారు కూడ మనదేశానికి వచ్చి మన దేశంలో ఏమి జరుగుతుందో తెలుసుకోవడంమాని వేశారు). మనమంతా వార్తాసంస్థలూ, పత్రికావిలేకరులు ఇస్తున్న "సమాచారం"పై ఆధారపడుతున్నాము. ఈ వార్తాసంస్థలు, విలేకరులు చైనా పట్ల తెమపగల విముఖతను దాచడం లేదు.

కాబట్టి "చైనాకమ్యూన్లలో జానిన వాళ్ళకి, సాగుతున్నదని, "చైనాలో తీవ్రక్షామం ఏర్పడిందనీ "చైనాలో గ్రామీణ జీవితం విచ్ఛిన్నమవుతున్నది"లు, చైనా వ్యతిరేక పత్రికలు ప్రచురిస్తున్న వ్రాతలను వున్నదున్నట్లుగా మింగే స్థితి కి మనలో చాలామంది వచ్చారు. ఈ విరావేశం ఎంతవరకూ వచ్చిందంటే అటువంటి "వార్తలు" నిజం కాదేమో అని అనుమానించేవారిని "దేశభక్తి లేనివార"నీ, "చైనా ఏజెంట్లు"నీ ఖండించే స్థితికికూడా వచ్చారు. "గోడకు రెండువైపులున్నాయి." అనే గ్రంథం వ్రాసిన రచయిత మొదటి సారిగా చైనా సందర్శనార్థం బయలుదేరినప్పుడు ఆదేశాన్ని గురించి ఆయనకు ఇటువంటి విపరీతాభిప్రాయాలే వున్నాయి. తన పుస్తకంలో ఆయనే ఇలా చెప్పారు.

అపోహలు

"నేను అమెరికాలోవుండే ఇంగ్లీషువాణ్ణి. కాబట్టి బ్రిటిష్ ప్యాస్‌పోర్టుతో రెండుసార్లు చైనాకు వెళ్ళాను. నేను 1957 లో మొదటిసారి చైనాకు బయలుదేరినప్పుడు అమెరికాలో చైనాను గురించి వ్యాప్తిలోవున్న అపోహలూ, అనుమానాలు నాలోకూడా వుండేవి.

చైనాలో ఎక్కడచూచినా అహార దారిద్ర్యం, రోత పుట్టించే ముసికి కీకూపాలూ, వ్యాధిపీడితులూ కనిపిస్తారని అనుకొన్నాను. పోలీసు రాజ్యవ్యవస్థ విధించే కఠినమైన నిర్బంధాలమూలంగా ప్రజలు పళ్లకొరుకుతూవుండటం, తప్పక కనిపిస్తుందనినమ్మాను. నేను ఊహించిన చైనా యిదైతే అక్కడికి వెళ్ళగానే నేను చేసే, బయటివారు చెప్పినది వినినే నూహించినదానికీ, అక్కడ ప్రత్యక్షంగా నేను చూచినదానికీ హస్తిమశకాంతర ముండటంచూచి నేనుఆశ్చర్యం చెందాను. చైనాలో కొద్దిగంటలుంటే చాలు. అక్కడిప్రజల్లో పెల్లుబుకుతూవున్న ఆశాసవంతీ,జవసత్వాలు మనకు కనిపించకమానవు. నేనూహించిన దానికి పూర్తివిరుద్ధంగా, చైనా ప్రజా నీకంలో ఆనందోత్సాహాలూ, ఆత్మవిశ్వాసమూ అగుపించాయి."

ఈ రచయిత మొదటిసారి చైనా సందర్శించినప్పుడే భారతదేశం నుండి కూడ అనేక వ్యక్తులూ, జట్లూ చైనాకు వెళ్ళాక నేనేమయం పాఠకులు గుర్తించి వుంటారు. అయితే ఇలా వెళ్ళిన భారతీయులూ ఫెలిక్స్ గ్రీన్‌కూ పోలికలేమీ. ఆయనలాగా ఈ భారతీయులు చైనా అంటే ముందుగానే దుర్భిప్రాయాలు ఏర్పరచుకొన్నవారు కాదు. కాబట్టి మీరు ఊహించినదానికీ, ప్రత్యక్షంగా చూచినదానికీ తేడా లేకపోయింది.

కాని దురదృష్ట వశాత్తు టిబెట్‌లో విప్లవప్రతీఘాతం చెలరేగింది. మన దేశానికి చైనాకూ మధ్య సరిహద్దు వివాదం లేకత్తింది. అమెరికన్లకూ, బ్రిటిష్‌వారికి చైనాపై ఎన్ని అపోహలున్నాయో, పోటీపోటీలుగా మన ప్రజల్లోనూ అన్ని అపోహలు వ్యాపించాయి. బహుశా వారిలోకన్నా మనలోనే ఈ అపోహలు ఎక్కువయినాయేమో. ఎందుకంటే, గ్రీన్‌లాగా చైనాకు వెళ్ళి రావడం చదివినవని కూడా మనం భావించడం లేదు.

సామ్రాజ్యవాదుల ప్రతిఘట్టాలు ప్రదర్శించే దంతా సత్యమని నమ్మేకుంటు చైనాలో ఏమి జరుగుతున్నదో స్వయంగా వెళ్ళిచూచిరావడం అవసరమనికూడ మనం అనుకోవడంలేదు.

కానీ, గ్రీన్ మరొకదఫా చైనా వెళ్ళిరావాలని నిర్ణయించుకొన్నారు. అలాగే 1960 వేసవిలో వెళ్ళారు. ఈ మధ్యకాలంలో విదేశాలతో చైనాకుగల సంబంధాలలోను, చైనా అంతరంగిక వ్యవహారాలలోను చాలా మార్పులు జరిగాయి.

కాబట్టి ఈ మార్పులను గురించి తెలుసుకోవాలనే ఆకురత ఆయనలో ప్రబలింది. ఆయన తెలుసుకోగోరిన విషయాల్లో కమ్యూన్ల వాస్తవపరిస్థితి ఒకటి.

"వీటినిగురించి మేము చాలా ఘోరమైన వార్తలను చదివాము. నేను మొదట చైనాకు వెళ్ళినప్పుడు వీటిని గురించి కించిత్తు విన్నదానికి "చైనా వినలేదు"అని గ్రీన్ తన పుస్తకంలో వ్రాశారు.

వాస్తవ దృశ్యం

ఆయన చైనాలో అయిదు నెలలు వున్నారు. కాలినడకా మంత్రులను, కళా శాస్త్రవేత్తలను, ప్రభుత్వ శాఖాధిపతులను, రచయితలను కలుసుకొని మాట్లాడారు. ప్రధాన మంత్రి చౌ-ఎన్ లైతో దీర్ఘ సంభాషణలు జరిగాయి. పాఠశాలలను, ఫ్యాక్టరీలను, జైళ్ళను, ఆసుపత్రులను, అనేక కమ్యూన్లనూ సందర్శించారు.

తాను స్వయంగా చూచినదాన్ని బట్టి, చైనా దేశస్థులు, కొంత మంది విదేశీయులు చెప్పిన విషయాలనుబట్టి గ్రహించి కలిగిన అభిప్రాయాలను ఈ పుస్తక రూపంలో గ్రీన్ మనకందించారు. ఇది నాల్గు వందల పేజీల పుస్తకం. భూమి సరళంగాను, ఐపనటానికి ఇంపుగాను వుంది. చైనా ప్రజా జీవితానికి సంబంధించిన అనేక అంశాలను గురించి ఇందులో వివరించారు.

అక్కడి ప్రజల జీవితంలోని అనేక విషయాలను మార్చివేస్తూ ప్రజా సేవా రచయిత చైనా జీవితాన్ని మార్చి వేసే నిర్ధారణకు వచ్చాడనేది నిర్వివాదం. ఆయన నిర్ధారణ ఇది:

"నేడు చైనాకు వెళ్ళిన వారెవ్వరూ అక్కడి అనుభవంతో ముగ్ధులు కాకుండా, ఇంకా చెప్పవలసివస్తే, తన్మయులు కాకుండా వుండలేరు. తాను చరిత్రలోని ఒక మహత్తర ఘట్టం తిలకిస్తున్నాననీ, మన భవిష్యత్తంతా దానితో ప్రభావితంకాక తప్పదనీ చైనాలో ప్రప్రథమం మన కెవరికైనా అనిపించి తీరుతుంది.

చైనా తనలో దీర్ఘకాలంగా నిద్రాణమైవున్న మహచ్ఛక్తిని వినియోగించుకొంటూ, శీఘ్రగతిలో మహోజ్జ్వల భవిష్యత్తు వైపుకు పురోగమిస్తున్నదని 1 భావం నేను 1957 లో చైనా సందర్శించి నప్పుడు నాకు కలిగింది. ఇప్పుడు కూడ నేను చైనాలో వుండి సన్నాళ్లకు అదేభావం సన్నావరించింది."

దీన్ని నిరూపించడానికి రచయిత, తాను నగరాలు, గ్రామాలు, ఫ్యాక్టరీలు, వ్యవసాయ క్షేత్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, నాటకశాలలు, కోర్టులు, జైళ్లు, పట్టణకమ్యూన్లు మొదలగు వాటిలో చూచిన విషయాలలో పట్టించారు. కమ్యూన్లు, చైనావారి ఆహార పరిస్థితి-ఈ రెండిటినా రచయిత అందనా ఏమిటో చెప్పితీరాలు.

ఎందుకంటే ఈ రెంటినైన మన పత్రికలు చైనాకు వ్యతిరేకమయిన వ్రాతలను ప్రచురిస్తున్నాయి.

మామూలుగా కమ్యూన్లను గురించి అందరూ అడుగుతున్న మూడు ప్రశ్నలకు రచయిత సమాధానాలిచ్చారు.

1. కమ్యూన్లను ప్రజలమైన మైనుండి

(మిగతా 4 వ పేజీలో)



అక్టోబరు ఒకటవతేదీ చైనా జాతీయ దినోత్సవ సందర్భంగా రాజధాని పెకింగులో ఆనందోత్సాహ పూరితమైన పిల్లలప్రదర్శనం.



గొట్టపుబావిని నిర్మించుకొన్న ఒక రైతు

"పంజాబ్" అంటే అయిదు నదులు -రావి, చీనాబ్, జీలం సట్లెజ్, బ్యాస్ -ప్రవహించే ప్రాంతమని మరి మన్నదు. పాకిస్తాన్‌లో పంజాబ్ రాష్ట్రం పశ్చిమ పాకిస్తాన్‌లోనే వుంది. పశ్చిమ పాకిస్తాన్‌కు పంజాబ్ రాష్ట్రంలో అయిదు నదులు ప్రవహించుటలేదు. పాకిస్తానూ, మన పంజాబు రాష్ట్రాన్నీ సరిహద్దుగా రావి నది ప్రవహిస్తోంది. సట్లెజ్, బ్యాస్ నదులుమాత్రమే పంజాబులో ప్రవహిస్తున్నాయి.

పంజాబు ప్రజలు, ముఖ్యంగా రైతులు చాలా కష్టజీవి స్వభావం కలవారు. ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమ గోదావరి జిల్లాలో 'సాంప్రదాయ పథకం' అమలు పరిచట్లుగానే, పంజాబు రాష్ట్రంలో "లూధియానా" జిల్లాలో తొమ్మిది జిల్లాకు లలో ఈ పథకం అమలు పర్చబడుతోంది. ఈ పథకం ప్రధానాంశాలుగా-పశ్చిమ గోదావరి జిల్లా రైతులవలె, లూధియానా జిల్లా రైతులకూడా సాంప్రదాయ పద్ధతి పథకం మూలంగా పంటల దిగుబడుల్ని పెంచుతున్నారు. రైతులంగా వారి ఆదాయం పెరుగుతోంది. ప్రతి వేగడికు పెండిలు మొదలుకొని అన్ని యువరైతులు ప్రత్యేకించి "నేనిప్పుడున్నంత హాయిగా మరెప్పుడూ లేను" అని అన్నారు. ఈ జిల్లాలో పొగాకుకాకి అలవాటుగానూ, ఏపుగా పెరిగిన గోధుమ పైరునూ, ఆ పైరుకు సరిపడిన గొట్టపు బావిని చూచి "ఇదిగో! ఆ గంగమ్మ తల్లి" పలవే యిదంతాను. సాంప్రదాయ పథకం పుణ్యమా అంటూ-ఎన్నాళ్ళనుండో కలుగుతున్న జీతాళ గండ్ల నాట్ నేను అభ్యదయింది."అని మొహిందర్ సింగ్ అంటుంటారు. మొహిందర్ సింగ్ పలనే చేసు వందలాది పంజాబు రైతులు పాతాళగంగను ప్రేమతేప్పి పద్ధతి పైపులను పండించగలుగుతున్నారు.

పాతాళగంగతో పద్ధతి పైపులు

లూధియానాజిల్లాలో పాతాళాంధ్ర వ్యవసాయపథకం (పాకేజీ ప్రోగ్రాం) అమలు పరిచే ప్రాంతంలో కాలువనీటి సరఫరాలేదు. ఈ ప్రాంతంలో బావులు, గొట్టపు బావులను త్రవ్వి, వాటి నుండి నీటినితోడ పైపులను పండిస్తున్నారు. అయితే గొట్టపుబావుల నిర్మాణానికి - అంటే బోరింగు వేయటానికి గాను,అందుకవసరమయ్యే పంపు సెట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ఆయిలింజన్లకు గాను ఎంతో డబ్బు కావలసివుంటుంది. పోనీ మోటతో నీరుతోడుకోవాలన్నా ఎద్దులనో, ఒంటెలనో కొనుక్కోవాల్సి వుంది. మరి సామాన్య రైతు తనంతట తానుగా యింత పెద్ద మొత్తాన్నెక్కడనుండి తేగలడు? పాతాళంనుండి గంగను పైకితోడ్డ అవకాశం వున్నప్పటికీ, ఆర్థికస్థితిలేని రైతులు గ్రుడ్లప్పగించి యింతవరకూ కూర్చోవలసి వచ్చింది. కాని యిప్పుడు 'పాకేజీ ప్రోగ్రాం' అంది గొట్టపుబావుల నిర్మాణానికి రైతులకు అప్పులు మంజూరు చేయబడుతున్నాయి. ఎక్కడికక్కడ గొట్టపుబావుల నిర్మాణం జరుగుతోంది.

దాదాపు 26 లక్షల రూపాయలకు పైగా రైతులకు అప్పులీయబడ్డాయి. దీనితో యింటివరకూ యికిలింపుకుంటూ, ఒకటి రెండుబస్తాల ధాన్యం పండే పొలాలు ఏపుగా పెరిగిన గోధుమ పైరులో కళకళ్ళాడుతున్నాయి. ప్రతి సంవత్సరం గొట్టపుబావి మూలంగా నాలుగుపండే అవసరపు ధాన్యం ఖరీదులో సగంకూడాలేదు కదు ప్రభుత్వానికి కట్టాల్సి వస్తుంది! అప్పుంటుపుకు ఈ పథకం ప్రకారం గొట్టపుబావి వేయించుకోవడంతో వుండే రైతు నిజంగా సుఖపడ్డవనంతుకు అనే చెప్పాలి" అని అన్నారు గొట్టపుబావిలవల్ల లాభం పొందుతున్న మరొక జిల్లాకుటు చెందిన ఒక వృద్ధరైతు.

యాంత్రిక వ్యవసాయం

భారతదేశంలో అన్ని ప్రాంతాల రైతులకంటే, పంజాబు రైతులు అభివృద్ధికరమైన పేరు రకపు వ్యవసాయ పరికరాలు వినియోగిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ రోజున పొలం దున్నడానికి పండలాగి భూపనాన్ని ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. కట్టె నుకలను మూల పెట్టారు. అలాగే పైపాలు చేయడానికి, పంట నూర్చడికి కొత్త మేలురకపు కొత్తపని ముట్టులు విరివిగా వుపయోగిస్తున్నారు.

పాకేజీ ప్రోగ్రాంక్రింద ట్రాక్టర్లు,ఇరుప నాగళ్లు, నూర్చిడి యంత్రాలు వగైరా కొనుక్కోడానికి రైతులకిరువురికి గాఅప్పులు మంజూరు చేయబడుతున్నాయి. ఒక్కొక్క గ్రామంలో అయిదునుండి పది వరకూ, కొన్ని గ్రామాలలో 50 వరకూ ట్రాక్టర్లు పనిచేస్తున్నాయంటే నిజంగా మనం ఆశ్చర్యపడవలసిందే! అంతేకాదు! ఈ పనిముట్లు, ట్రాక్టర్లు చెడిపోతే వెంటనే బాగు చేయటానికి, కొన్ని ముఖ్యకేంద్రాల్లో ప్రభుత్వం వర్క్‌షాపుల నేర్పాటు చేసింది.

ప్రతి కమతానికొక ప్రణాళిక

సాంప్రదాయ వ్యవసాయ పథకం అమలు పరచేటప్పుడు ప్రతిగ్రామ కమతానికీ నిర్దిష్టమైన ప్రణాళికనొకటి సిద్ధంచేయాలనీ, ఆ ప్రణాళిక నమలు చేయటంలో రైతులకనుకూలమైన సహాయం, సలహాలు కాలహరణం జరగకుండా అందించడానికి నిర్ణయించబడింది. ఈ పథకం అమలుపర్చిన మొదటి సంవత్సరంలోనే 2831 కమతాలకు ప్రణాళికలు సిద్ధం చేయబడి, అమలు పర్చబడ్డాయి అంటే గానీ గత రబి (పైరు) కాలంలో పంటలు దిగుబడిని 17,09౫కమతాలకు ప్రణాళికలు తయారు చేయబడి, అమలు పర్చబడ్డాయి. ఇప్పుడీ సంవత్సరం పూనా (ముంగారి) కాలంలో 45,000 కమతాలకు ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయి. రెండో సంవత్సరాంతానికి ఈ పథకం అమలు పరిచే గ్రామాలలోని 70,000 నైపు కమతాలకు ప్రణాళికలు సిద్ధం చేయ సంకల్పించారు.

ప్రత్యక్ష ప్రదర్శనా కేంద్రాలు

అభివృద్ధికరమైన సాగు పద్ధతులను రైతులు హస్తగతంగా, ప్రత్యక్షంగా తెలుసుకోగలిగేటట్లు వీలునాడ ప్రదర్శనాకేంద్రాల నేర్పాటు చేస్తున్నారు. గత సంవత్సరం దాదాపు 8500 ప్రత్యక్ష ప్రదర్శనా కేంద్రాలను రైతుల పొలాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో అభివృద్ధికరమైన సాగు పద్ధతులు విత్తనాలు, నేడు విరివిగా ఉత్పత్తి నవలంబించారు. అందుమూలంగా పంట దిగుబడులు హెచ్చినట్లు రైతులు తెలుసుకోగలిగారు. ఎకరాదిగుబడులు ఈ క్రిందివిధంగా హెచ్చినాయి:

ప్రత్తి నూలి 25 వంతులు; మొక్కజొన్న 32.1 వంతులు, వేరుసెనగ 41.4 వంతులు; వరి 24.9 వంతులు బంగాళదుంప 51.8 వంతులు.

ఈ విధంగా దిగుబడులు హెచ్చుట కళ్ళారా చూచిన రైతులు, అట్టి అభివృద్ధికరమైన సాగు పద్ధతులనవలంబించడానికి వెనుకాడుటలేదు.

రసాయనికరుపువరుపుల వాడకం ఘనసార పరిశీలన

"చేనికి ఎరువు, మడికి మందు" అనదుమమన్నారు మనపెద్దలు. పశువుల పెంట, పచ్చిఆకుల ఎరువులతోపాటు, అమ్మోనియం సల్ఫేటు, మూరేటు ఫాస్ఫేటులాంటి ఎరువులు వేసినపుడు పంటలు దిగుబడులు మరింత హెచ్చుతాయని లూధియానా జిల్లా రైతులు తెలుసుకున్నారు. రోజురోజుకూ రసాయనికరుపు వాడకం హెచ్చుతోంది. గత సంవత్సరం 13,400 టన్నుల రసాయనికరుపులు రైతులచే సమర్థవంతంగా వాడబడ్డాయి.

ఏ పైరుకు, ఏ ప్రాంతంలో, ఎలాంటి ఎరువులు, ఎంతంతవాడితే మేలు అనేదో తెలుసుకోవడానికి రైతులు బోలాలుగుండి నమూనాలను ఆసే తనిఖీ చేస్తున్నారు. ఈ సంవత్సరంలో 30,000 నమూనాలు తీసి, తనిఖీచేసి, ఆ ఫలితాలుబట్టి రైతులకు ఎరువులవాడకంగురించి సలహా ఇచ్చుటకు నిర్ణయించారు.

"విత్తు కొద్దీ పంట"

విత్తనాలనుబట్టి పంట లభిస్తుంది. మేలురకపు విత్తనాలను వాడటం మూలంగా పంట దిగుబడి హెచ్చవుతుందని అందరికీ తెలిసిందే! లూధియానా జిల్లారైతులు పండించే గోధుమ, చెఱకు, ప్రత్తి, వేరుసెనగ, శనగ, మొక్కజొన్న మొదలగు పంటల మేలురకపు విత్తనాలు, నేడు విరివిగా ఉత్పత్తి చేయబడి రైతులకు సరఫరా చేయబడుతున్నాయి. గత సంవత్సరంలో 43883 మణుగులు 320. యస్. రకం ప్రత్తి విత్తనాలు, 100 మణుగుల సంకర మొక్కజొన్న విత్తనాలు; 10,710 మణుగుల పి. 273 రకపు గోధుమ విత్తనాలు, 612 మణుగులు పి. ఎన్. 7 రకపు శనగ విత్తనాలు రైతులకు సరఫరా చేయబడ్డాయి.

సస్యరక్షణ కార్యక్రమం

పైరులను పక్షి, పశు పురుగులను, తెగుళ్ళను రక్షణం అవసరమని అనడమైన మందులు, మందులు కొట్టే యంత్రసామగ్రి - మొదలైన వాటిని గ్రామాలలోని సహకార సంస్థలు, గ్రామ పంచాయతీలు స్థిరంగా వుంచుతున్నాయి. రైతులకు కూడా యీ యంత్రసామగ్రి సగం ధరకు సరఫరా చేయబడుతున్నాయి.

గోధుమ పైరుకు బ్లైట్ రోగాలు తెగులను, విత్తనాలను వేడినీటిలో పోసి చల్లారాక ఎండలో ఆరబెట్టుటమూలంగా నాశనం చేయవచ్చునని కనుగొనబడింది. సరియైన పాలు డాఖ్ముల్లేని యీ ఉష్ణమనుతని గోధుమ సంపేంటే రైతు తన్నా విత్తనాలను నష్టపోయే జరుగుతున్నారు. నాలుగు అడుగుల ఎకరాల మేర మంగు కలిపిన ఆవుపేడ పిడకలను పెట్టి, నిప్పుతో, ఎండుకల బాధ నివారించుట జరిగింది.

ఈ విధంగా లూధియానా జిల్లాలో సాంప్రదాయ వ్యవసాయ పథకం (ఉన్నతంగా అమలు జరుగుతోంది. ఈ పథకంమూలంగా రైతులు చేసుతో లాభం పొందుతున్నారు. అంతేకాదు. రేపటి కవసరమైన ఆహార ధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేసుకోగలుగుతున్నారు. తమ తరాలనుండి వారు కన్న కలలు నేడు నిజమవుతున్నాయి. "కోటి విద్యలన్నీ కొండెక్కు లోపలనే" అనే ఆర్యోక్తిని వారు గుర్తుకు తెస్తున్నారు. (ఎఫ్. వి. యస్.)

అడ్రసు:
వ్యవసాయరంగం
విశాలాంధ్ర
విజయవాడ-4

శ్రీ జి. యస్. సంధు, శ్రీ టి. ఆర్. రావు

ఒక యువరైతు 'రోటరీకల్పవేటరు'ను పనిచేయించుట

వ్యవసాయరంగం

"కోటివిద్యలూ కొండ్రకు లోపలనే!"

లను, గొట్టపు బావులను త్రవ్వి, వాటి నుండి నీటినితోడ పైరులను పండిస్తున్నారు. అయితే గొట్టపుబావుల నిర్మాణానికి - అంటే బోరింగు వేయటానికి గాను,అందుకవసరమయ్యే పంపు సెట్లు, ఎలక్ట్రిక్ మోటార్లు, ఆయిలింజన్లకు గాను ఎంతో డబ్బు కావలసివుంటుంది. పోనీ మోటతో నీరుతోడుకోవాలన్నా ఎద్దులనో, ఒంటెలనో కొనుక్కోవాల్సి వుంది. మరి సామాన్య రైతు తనంతట తానుగా యింత పెద్ద మొత్తాన్నెక్కడనుండి తేగలడు? పాతాళంనుండి గంగను పైకితోడ్డ అవకాశం వున్నప్పటికీ, ఆర్థికస్థితిలేని రైతులు గ్రుడ్లప్పగించి యింతవరకూ కూర్చోవలసి వచ్చింది. కాని యిప్పుడు 'పాకేజీ ప్రోగ్రాం' అంది గొట్టపుబావుల నిర్మాణార్థం రైతులకు అప్పులు మంజూరు చేయబడుతున్నాయి. ఎక్కడికక్కడ గొట్టపుబావుల నిర్మాణం జరుగుతోంది.

దాదాపు 26 లక్షల రూపాయలకు పైగా రైతులకు అప్పులీయబడ్డాయి. దీనితో యింటివరకూ యికిలింపుకుంటూ, ఒకటి రెండుబస్తాల ధాన్యం పండే పొలాలు ఏపుగా పెరిగిన గోధుమ పైరులో కళకళ్ళాడుతున్నాయి. ప్రతి సంవత్సరం గొట్టపుబావి మూలంగా నాలుగుపండే అవసరపు ధాన్యం ఖరీదులో సగంకూడాలేదు కదు ప్రభుత్వానికి కట్టాల్సి వస్తుంది! అప్పుంటుపుకు ఈ పథకం ప్రకారం గొట్టపుబావి వేయించుకోవడంతో వుండే రైతు నిజంగా సుఖపడ్డవనంతుకు అనే చెప్పాలి" అని అన్నారు గొట్టపుబావివల్ల లాభం పొందుతున్న మరొక జిల్లాకుటు చెందిన ఒక వృద్ధరైతు.

యాంత్రిక వ్యవసాయం

భారతదేశంలో అన్ని ప్రాంతాల రైతులకంటే, పంజాబు రైతులు అభివృద్ధికరమైన మేలు రకపు వ్యవసాయ పరికరాలు వినియోగిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ రోజున పొలం దున్నడానికి పండలాగి భూపనాన్ని ట్రాక్టర్లను వినియోగిస్తున్నారు. కట్టె నుకలను మూల పెట్టారు. అలాగే పైపాలు చేయడానికి, పంట నూర్చడికి కొత్త మేలురకపు కొత్తపని ముట్టులు విరివిగా వుపయోగిస్తున్నారు.

పాకేజీ ప్రోగ్రాంక్రింద ట్రాక్టర్లు,ఇరుప నాగళ్లు, నూర్చిడి యంత్రాలు వగైరా కొనుక్కోడానికి రైతులకిరువురికి గాఅప్పులు మంజూరు చేయబడుతున్నాయి. ఒక్కొక్క గ్రామంలో అయిదునుండి పది వరకూ, కొన్ని గ్రామాలలో 50 వరకూ ట్రాక్టర్లు పనిచేస్తున్నాయంటే నిజంగా మనం ఆశ్చర్యపడవలసిందే! అంతేకాదు! ఈ పనిముట్లు, ట్రాక్టర్లు చెడిపోతే వెంటనే బాగు చేయటానికి, కొన్ని ముఖ్యకేంద్రాల్లో ప్రభుత్వం వర్క్‌షాపుల నేర్పాటు చేసింది.

ప్రతి కమతానికొక ప్రణాళిక

సాంప్రదాయ వ్యవసాయ పథకం అమలు పరచేటప్పుడు ప్రతిగ్రామ కమతానికీ నిర్దిష్టమైన ప్రణాళికనొకటి సిద్ధంచేయాలనీ, ఆ ప్రణాళిక నమలు చేయటంలో రైతులకనుకూలమైన సహాయం, సలహాలు కాలహరణం జరగకుండా అందించడానికి నిర్ణయించబడింది. ఈ పథకం అమలుపర్చిన మొదటి సంవత్సరంలోనే 2831 కమతాలకు ప్రణాళికలు సిద్ధం చేయబడి, అమలు పర్చబడ్డాయి అంటే గానీ గత రబి (పైరు) కాలంలో పంటలు దిగుబడిని 17,09౫కమతాలకు ప్రణాళికలు తయారు చేయబడి, అమలు పర్చబడ్డాయి. ఇప్పుడీ సంవత్సరం పూనా (ముంగారి) కాలంలో 45,000 కమతాలకు ప్రణాళికలు సిద్ధం చేయబడ్డాయి. రెండో సంవత్సరాంతానికి ఈ పథకం అమలు పరిచే గ్రామాలలోని 70,000 నైపు కమతాలకు ప్రణాళికలు సిద్ధం చేయ సంకల్పించారు.

ప్రత్యక్ష ప్రదర్శనా కేంద్రాలు

అభివృద్ధికరమైన సాగు పద్ధతులను రైతులు హస్తగతంగా, ప్రత్యక్షంగా తెలుసుకోగలిగేటట్లు వీలునాడ ప్రదర్శనాకేంద్రాల నేర్పాటు చేస్తున్నారు. గత సంవత్సరం దాదాపు 8500 ప్రత్యక్ష ప్రదర్శనా కేంద్రాలను రైతుల పొలాలలో ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో అభివృద్ధికరమైన సాగు పద్ధతులు విత్తనాలు, నేడు విరివిగా ఉత్పత్తి చేయబడి రైతులకు సరఫరా చేయబడుతున్నాయి. గత సంవత్సరంలో 43883 మణుగులు 320. యస్. రకం ప్రత్తి విత్తనాలు, 100 మణుగుల సంకర మొక్కజొన్న విత్తనాలు; 10,710 మణుగుల పి. 273 రకపు గోధుమ విత్తనాలు, 612 మణుగులు పి. ఎన్. 7 రకపు శనగ విత్తనాలు రైతులకు సరఫరా చేయబడ్డాయి.

సస్యరక్షణ కార్యక్రమం

పైరులను పక్షి, పశు పురుగులను, తెగుళ్ళను రక్షణం అవసరమని అనడమైన మందులు, మందులు కొట్టే యంత్రసామగ్రి - మొదలైన వాటిని గ్రామాలలోని సహకార సంస్థలు, గ్రామ పంచాయతీలు స్థిరంగా వుంచుతున్నాయి. రైతులకు కూడా యీ యంత్రసామగ్రి సగం ధరకు సరఫరా చేయబడుతున్నాయి.

గోధుమ పైరుకు బ్లైట్ రోగాలు తెగులను, విత్తనాలను వేడినీటిలో పోసి చల్లారాక ఎండలో ఆరబెట్టుటమూలంగా నాశనం చేయవచ్చునని కనుగొనబడింది. సరియైన పాలు డాఖ్ముల్లేని యీ ఉష్ణమనుతని గోధుమ సంపేంటే రైతు తన్నా విత్తనాలను నష్టపోయే జరుగుతున్నారు. నాలుగు అడుగుల ఎకరాల మేర మంగు కలిపిన ఆవుపేడ పిడకలను పెట్టి, నిప్పుతో, ఎండుకల బాధ నివారించుట జరిగింది.

ఈ విధంగా లూధియానా జిల్లాలో సాంప్రదాయ వ్యవసాయ పథకం (ఉన్నతంగా అమలు జరుగుతోంది. ఈ పథకంమూలంగా రైతులు చేసుతో లాభం పొందుతున్నారు. అంతేకాదు. రేపటి కవసరమైన ఆహార ధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేసుకోగలుగుతున్నారు. తమ తరాలనుండి వారు కన్న కలలు నేడు నిజమవుతున్నాయి. "కోటి విద్యలన్నీ కొండెక్కు లోపలనే" అనే ఆర్యోక్తిని వారు గుర్తుకు తెస్తున్నారు. (ఎఫ్. వి. యస్.)

అడ్రసు:
వ్యవసాయరంగం
విశాలాంధ్ర
విజయవాడ-4

సామరస్య పరిష్కారం

హామూన్ జంక్షన్, సెప్టెంబరు 29

నిన్న ఇప్పుడు ఒక రిక్షా డ్రైవరుకు, మోటారు వర్కర్లకు జరిగిన వివాదం తగ్గాలాగా మారి పెద్దలాటి జరిగింది. రిక్షా కార్మికులకి సమాన మైనజీతాలు తగిలాయి. ఈ వివాదం పోలీసుస్టేషన్ దాకా వెళ్ళకుండా, రిక్షా వర్కర్సు యూనియన్, మోటారు లారీ వర్కర్సు యూనియన్ నాయకులు సామరస్యంగా పరిష్కరించుకున్నారు.

రేడియో

శనివారం, అక్టోబరు 6

ఈ 1884, ఆశ్వయుజ 14

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 భక్తిరంజని; 6-55 ప్రసార తరంగిణి; 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ; 7-30 చాపలి కృష్ణయాత్రి; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 అంబడిపూడి శ్రీరామమూర్తి; వయొలిన్; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 11-50 రాష్ట్రగానం; 11-40 మా! పాఠశాలలకు; 12-10 గానసుధ; 12-30 కార్మికులకు (హైదా. 3); 1-0 వనితావాణి: స్త్రీల కార్యక్రమం; 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదా. 3); 1-50 తె. వా; 2-0 బొమ్మరిల్లు; 3-0 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-5 ప్రాం. వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మైలురాయి - హిందీ ప్రసంగమునకు తెలుగు; 7-40 ఫిల్మ్ సంగీతం; 8-0 అంబడిపూడి శ్రీరామమూర్తి వయొలిన్; 8-30 రేడియో న్యూస్ రీల్ (హైదా. 3); 8-40 లలిత సంగీతం; 8-45 హైదరాబాద్ కలె; 9-0 ఆం. వా; 9-15 వెంకటి రోజులు: నాటిక; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ 5); 11-0 వాతావరణ సూచన, సమాప్తి.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాత; 6-35 భక్తిరంజని (వి. 3); 6-55 కార్యక్రమ వివరణ; 7-0 తె. వా; 7-15 సంగీత శిక్షణ (వి. 3); 7-30 బృందగానం; 7-45 సుగమ సంగీత; 8-0 ఆం. వా; 8-15 హిం. వా; 8-30 విజయవాడవల; 9-0 సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 మా! పాఠశాలలకు (వి. 3.); 12-10 మా! పాఠశాలలకు (ఉర్దూ); 12-30 కార్మికుల కార్యక్రమం; 1-0 వనితావాణి (వి.3.); 1-30 రేడియో కళాశాల విశ్వవిద్యాలయాలకు; 1-50 తె. వా; 2-0 హైదా. వి. వలె; 2-10 ఉ. వా; 2-20 హైదా. వి. వలె; 2-30 సమాప్తి.

3-20 బాలానందం; 4-0 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ఉర్దూలో కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 ప్రసంగం (ఉర్దూ); 7-25 కోతలుకు త్తరాలకు జవాబులు (ఉర్దూ); 7-30 ప్రసంగం (వి. 3); 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 చిరావు సంగీతం; 9-0 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11-0 వాతావరణ సూచన, సమాప్తి.

హైద్రాబాద్ - బి

60.12 మీ (4990 కిలోసై.)

ఉదయం: 6-30 హైదా. ఎ. వలె; 7-45 సమాప్తి.

8-0 హైదా. ఎ. వలె; 9-0 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై))

మధ్యాహ్నం: 11-40 హైదా. ఎ. వలె; 12-10 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్; 12-30 హైదా. ఎ. వలె; 2-0 వాతావరణ సూచన; వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్; 2-30 సమాప్తి;

సాయంత్రం: 6-0 హైదా. ఎ; వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా. 7-15 గ్రామస్థులకు; 7-30 హైదా. ఎ. వలె; 8-0 చిత్రసీమ; 8-15 హైదా. ఎ. వలె; 9-15 నాటిక (వి. 3ఓ); 9-30 హైదా. ఎ. వలె; 11-0 వాతావరణ సూచన, సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-45 మురళీగానం; 7-0 తె. వా, 7-15 దేవి స్తుతి; 7-30 మ. ఎ. వలె; 8-0 ఆం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 1-0 మ. ఎ వలె; 1-30 ఆం వా; 1-40 గీతిమంజరి; 1-50 తె. వా; 2-0 సమాప్తి.

3-40 ముత్తుస్వామిదీక్షితుల్: పిల్లల కార్యక్రమం (తమిళం); 4-30 సమాప్తి.

సాయంత్రం. 6-30 పాశ్చాత్య సంగీతం; 6-0 ఆం. వా; 6-05 మ. ఎ. వలె; 6-15 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-25 కార్యక్రమ వివరణ (తమిళం); 6-30 సేలం కె. ఎస్. రంగదాస్: వేణువు; 7-0 తె. వా; 7-15 సంగీతమాల; 7-30 మ. ఎ వలె; 8-30 ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ; 9-0 ఆం. వా; 9-25 వాద్య సంగీతం; 9-30 పాశ్చాత్య సంగీతం; 11-0 సమాప్తి.

నవచైనా అభ్యుదయ పరిణామాలు

(3వ పేజీ తరువాయి)

నిర్దక్షిణ్యంగా రుద్దారా?

2. కమ్యూన్లు కుటుంబజీవితాన్ని నాశనం చేశాయా?

వీటికి గ్రీన్ యిచ్చిన సమాధానాలు మొత్తంపై చైనాకు అనుకూలంగానే వున్నాయి.

కొన్ని తప్పులు జరిగాయనీ, కొన్ని "తీవ్రమైన ప్రతిష్టంభనలు" కూడా సంభవించాయనీ గ్రీన్ అంటున్న మాట నిజమే.

"గ్రామీణ ప్రాంతాలనుండి వస్తున్న వ్యవసాయోత్పత్తికి సంబంధించిన అంకెలు ఎంతవరకు కేవలం ఆశావాద దృష్టితో వేసిన అంచనాలో ప్రభుత్వం గుర్తించలేదు" అని గ్రీన్ అంటున్నారు.

మరొకచోట ఇలా వ్రాశారు:

"పారిశ్రామిక ఉత్పత్తి హఠాత్తుగా పెద్ద ఎత్తున హెచ్చడమూ, కమ్యూన్ల స్థాపన ఒకేసారి జరిగింది. అవసరాలకు లగిసంలో రవాణా సౌకర్యాలు లేనందువల్ల ఇది దేశవాణిజ్య వ్యవస్థపై విపరీతమైన ఒత్తిడి కలిగించింది. ఒక ప్రాంతంలో ఉత్పత్తి అయిన ఆహార పదార్థాలను మరొకచోటికి రవాణా చేయడం సాధ్యం కాలేదు. ఎందుకంటే, పారిశ్రామిక వస్తువులను రవాణా చేస్తున్న గూడ్సు బళ్ళతో రైల్వే మార్గాలు క్రిక్కిరిసి వున్నాయి.

కావలసిన వస్తువులు ఆయాచోట్ల లేకపోవడం మామూలు అయింది. వస్తువులు సరఫరా కావడంలో (ఎగుమతులకు ఉద్దేశించిన వస్తువులు కూడా) వారాలతరబడి అవ్యవస్థ జరిగేది. గణాంక పరిశీలనా వ్యవస్థ విచ్ఛిన్నమయింది. ధాన్యం పంటలు అంచనా వేయడానికిగాని, కనీసం ధాన్యం కొలతలకుగాని దేశమంతటా ఒకే పద్ధతి స్థాపించబడలేదు. ముసుపెన్నడు లేనంతగా పండిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు లేగిన గోదాములు లేక హాయ్యాయి."

కాని చూపరుల దృష్టి ప్రధానంగా ఆకర్షించేది ఈ తప్పులూ, ఈ ప్రతిష్టంభనలూ కావని, ఈ తప్పులను సరిదిద్దడానికీ, ఈ ప్రతిష్టంభనలను తొలగించడానికీ ప్రజలు నడుములు బిగించడమే ననీ గ్రీన్ ప్రస్తావిస్తున్నారు.

ఆయన ఇలా వ్రాస్తున్నారు:

"అతి కాలంలోనే, చైనా ప్రజలలోవున్న కార్యశూరత్వం వైకొన్నది. విట్టాలతో సులభంగా లాంగని వ్యవసాయ సమస్యలను పరిష్కరించడానికి వారు, నిగ్రహం వహించి, పూనుకొన్నారు. తప్పులను సరిదిద్దారు. మామూలు పనిగంటలను ప్రవేశపెట్టారు. సమస్త ఆస్తులకి కలిపివేసిన కూరగాయల తోటలను, పందులను, కోళ్లను ఫలవృక్షాలను, వాటి సొంతదారులకు తిరిగి ఇచ్చివేశారు. కమ్యూన్ ఆస్తులలో చేర్చివేసిన పైకిళ్ళనురూపాన సొంతదారులకు ఇచ్చివేశారు. భవిష్యత్తులో వైతరిణి సమస్యలను ఉత్పన్నం అవుతాయి. వాటిని పరిష్కరించడమూ జరుగుతుంది. ఇందుకు సందేహంలేదు"

ఇక ఆహార కొరత, క్షామం-వీటి విషయమేమిటి? వీటి నిగురించిన దేశంలో పెద్దగా ప్రచారం జరిగింది. 1960-1961 సంవత్సరాలలో చైనా ప్రజలు చాలా కష్టాలుఎదుర్కొన్నమాట నిజమే.

"1960లో నేను చైనాలో ప్రయాణం చేస్తూ వున్నప్పుడు ఆసంవత్సర పూర్వార్థంలోకొన్ని చోట్ల విపరీతమైనవర్షాలవల్ల కొన్నిచోట్ల విపరీతమైన వర్షాభావం వల్ల ప్రజలు చాలా బాధపడుతున్న దృశ్యాలు నా కంటబడ్డాయి. కొన్ని ప్రాంతాలలో రెండు వందల రోజులుగా వర్షాలులేవు. మరికొన్ని చోట్ల భయంకరమైన తుఫానులు సంభవించాయి. ఈశాన్యతీర ప్రాంతాలలో 18 సార్లు తుఫానులు వచ్చింది."

కాబట్టి 1960 ఉత్తరార్థంలో చైనాను సందర్శించడానికి గ్రీన్ వెళ్ళినప్పుడు అక్కడ ఆహారకొరతవుండడం సహజమే.

ఆయన ఇలా వ్రాస్తున్నారు:

"మూడు సంవత్సరాల తరువాత ఆ జీవితానికి వచ్చిచూస్తే, జీవనప్రమాణాలు పెరుగుతున్నట్లు బలమైన సూచనలు నాకు కనిపించాయి. (అయితే ఆహార మొక్కజొన్న ఇందుకు మినహాయింపు ఇటీవల పంటలు దెబ్బతిన్నందువల్ల 1960 లో ఆహారం తగినంత సరఫరా కాలేదు")

ఇలాగే తాజా జీవితంలో పప్పులు, బైసికిళ్లు, గడియారాలు, రేడియోలు, మొదలుపెట్టి విషయమే కాక పొదుపు చేసుకొని మిరుమిట్లుగొన్న నగదు విషయంలో కూడ పరిస్థితి చాలా మెరుగయిందనే నంగతిని గ్రీన్ వివరించారు. "నేను చైనాలో ఇంకా వుండగానే, ఆహార లేమన్న మాట బాగా తగ్గింది. 1959-60 సంవత్సరాలలో ఎంటలు సరిగా పండనందువల్ల కలిగిన ఫలితమిది"అని అదే సమయంలో ఆయన వివరించారు.

ఈ ఇబ్బందులను కూడ అధిగమించడానికి ప్రజలు చేస్తున్న తీవ్రమైన కృషిని చూచి గ్రీన్ ముగ్ధుడయ్యాడు.

తీవ్రమైన ఆహారకొరత విస్తరుతుందనే సంగతి 1960 జూన్‌కు స్పష్టమయింది అప్పటికిండి లేమకు అందుబాటులో వుండు చోట్లలో కూరగాయల సరఫరా పెంచడంవలనేంది గా పట్టణ ప్రజలకు ప్రభుత్వం పిలుపు ఇచ్చింది. చేసున్న హోటలు కెలుపల, ఇటుకలు, రాళ్లు పోగుపడివున్న ఆవరణను ఒక రోజు సాయంత్రం కొంతమంది యువకులు శుభ్రంచేసి కొన్ని గంటల్లోనే చక్కని కూరగాయల తోటగా మార్చారు.

"బీజింగ్ హోటల్‌కు ఎదురుగా వున్న ఆసుపత్రిలోని వైద్యవిద్యార్థులు, నర్సులు కలిసి మరొక చిన్న ఆవరణలో పట్టుబాగా త్రవ్వి కూరగాయ మొక్కలను నాటారు. కూరమొక్కలు మొదట ఏపుగా పెరగలేదు కానీ, ఒక రోజు వైద్యవిద్యార్థులు వచ్చి వాటికి నల్లుల మందును కొట్టారు. నేను హోటలు నుండి వెళ్ళిపోయేముందు చూతునుగదా అక్కడ నిగనిగలాడే చైనా కాబేజీ తోట కనిపించింది.

"నేను సందర్శించిన అన్ని నగరాల్లోనూ, రోడ్డుకు, పేవ్‌మెంట్లకు మధ్యవుండే చోటును సేలను సైతం తవ్వి కూరగాయ మొక్కలను నాటడం చూచాను. కొన్ని పట్టణాలలో ఈ చేలను తడపడానికై తాత్కాలికంగా కాలువలు వేశారు. ఈ కూరగాయల పాదులన్నీ రక్షణ లేకుండా నడివీధుల్లోనే వున్నాయి. దొంగతనం వుంటే వీటిని రాత్రిళ్లు తేలిగ్గానే దొంగిలించేవాడు. బిడేశాంతమంత్రిత్వశాఖలో పనిచేసే ఉద్యోగి తాను, తన భార్య తమ ఇంటి కిటికీల్లో వుంచే తొట్లలో పూలమొక్కలకు మారు నీలుల్లి మొక్కలను నాటేసట్లు నాతో అన్నారు."

గ్రామాల్లోనూ, (నగరాల్లోనూ) చైనా ప్రజల ఈ సంఘటితశక్తే కమ్యూన్ల స్థాపనకు బారితీసింది. కమ్యూన్ ఉద్యమం పైనుండి ఎవరో రుద్దింది కాదు. అది సామాన్య ప్రజల విస్తృత చర్చల ప్రాతిపదికపై అభివృద్ధి చెంది, పనిచేస్తూ వుంది.

గ్రీన్ ఇలా వ్రాస్తున్నారు:

"చైనాలో సాగుచున్న కృషికి గ్రామపుచర్చలూ, పరస్పర సహకారమూ మూలకందువనే విశ్వాసం నాకు ఏర్పడింది. ఈ సంగతి సరిగా అర్థం చేసుకోకపోతే, గత దశాబ్దంగా చైనా అంతటనీ పూచిన ప్రజా ఉద్యమాలను మనం అవగాహన చేసుకోలేమని నే నమ్మకంగా చెప్పగలను. ఈ ఉద్యమాలు ఇకముందుకూడా చైనాలో వస్తూ వుంటాయని నా విశ్వాసం. పీటిని ఎవరేమి చేసుపెట్టినా (చైనావారు దీన్ని ప్రజాసామాన్య పని అంటున్నారు) ప్రజాసామాన్యం ఈప్రయత్నాల్లో, సఫలద్వారా, గ్రామపు చర్చల ద్వారా పాల్గొనడమే చేయు చైనా జీవితంలోని విశేష లక్షణం.

ప్రజలను చైతన్యవంతులను చేయడానికీ, వారికి సమర్థత కల్పించడానికి చైనా కమ్యూనిస్టుపార్టీ తొలికోజుల్లో అభివృద్ధి చేసిన కార్యవిధానమిది. నాయకత్వం సమస్యపై మావో సెటుంగ్ రూపొందించిన సిద్ధాంతాలకూ, దీనికీ సన్నిహిత సంబంధమున్నది. చైనా మనకుతోచే ప్రతివిషయంపైనా, ప్రతి చోటా చర్చలు, ఉపన్యాసాలు, సభలు జరిగే దేశమని, నావలె ఆ దేశం పర్యటించే ప్రతి యాత్రికుడూ అభిప్రాయపడుతూనాడు చైనా ప్రభుత్వం "అంతర్జాతీయ సంభాషణలలో నిర్వహింపబడే ప్రభుత్వం" అని సైద్ధాంతిక పత్రిక ఒకానొక సందర్భంలో పేర్కొన్నది."

కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు కొంతమంది ఉత్తర్వులివ్వగా ప్రజలు వాటిని శిరసావహించే బానిస శిబిరం ఇలా వుండవని చేరేచెప్పవసరంలేదు.

ఒక ప్రజా ఉద్యమంగా, సమాజాలు సమస్యలను పరిష్కరించేందుకు అవలంబించిన ఒక కార్యవిధానంగా కమ్యూన్‌పరుల ప్రాధాన్యాన్ని గుర్తించి రద్దయితే ఇప్పే కొన్ని సంగతులు భారతదేశంలో మనం ఆసక్తితో చదువుతాము.

"కమ్యూన్ ఉద్యమం ఈసమస్యను (గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగం, పాక్షిక నిరుద్యోగ సమస్యను) సూటిగా పరిష్కరించినట్లుకనిపిస్తున్నది. గ్రామాల్లో అదనంగా వున్న మనుషులకు పగలాలకు పనిలేకపోయిందనే పని దొరికింది. 1959 లో అంటే కమ్యూన్లు స్థాపించిన అనుపాత సంవత్సరానికి జరిగిన సర్వే ప్రకారం గ్రామీణ సంవత్సరానికనిపని దినాలు మూడు వంతులు పెరిగాయి. అంతకుముందు రెండేళ్ళ క్రితం పోలిస్తే సంవత్సరానికి 161 రోజులే పనిదొరికేది. కమ్యూన్లలో గ్రామీణ పారిశ్రామిక కేంద్రాలను స్థాపించడం అనంగాన్ని మారిన బలగాన్ని వ్యవసాయ రంగంలో ఘాపార రక్షణ, అడవుల పెంపకం, డాముల, ఇతర నీటి వనరుల నిర్మాణం మొదలగు పనులకు వినియోగించడం, గ్రామీణ నిరుద్యోగుల సంఖ్య ఇంతగా హెచ్చడానికి కారణం కాబట్టి ఇంతవరకు ఏ బడుగు దేశమూ సాధించలేని సమస్యను అంటే గ్రామీణ ప్రాంతాలలోని ఉద్యోగకొరత సమస్యను పరిష్కరించినట్లు కనిపిస్తున్నది.

అనేక ప్రాంతాలలో పనివారి కొరత ఏర్పడిందని నాకు తెలిసింది. ఇంత పెద్ద కార్యభారగల దేశంలో ఇది సాధ్యమా అని ఆశ్చర్యం కలిగినా ఇది నిజమనిని నా విశ్వాసం."

మనదేశంలోని సాంఘిక శాస్త్రజ్ఞులు, ఆర్థిక వేత్తలు, ప్రభుత్వోద్యోగులు, రాజకీయ వేత్తలు చైనాకువెళ్ళి మన సహజ వికాస ఉద్యమం ద్వారా మనం ఏయే సమస్యలు పరిష్కరించవానికి ప్రయత్నిస్తున్నామో వాటిని ఎదుర్కొనడంలో చైనా సాధించిన విజయం నుండి, చేసిన తప్పుల నుండి గుణపాఠాలు నేర్చుకొనవస్తే ఎంత బాగుండును!

అదే విధంగా చైనాలోని సాంఘిక శాస్త్రజ్ఞులు, ఆర్థిక శాస్త్ర వేత్తలు, ప్రభుత్వోద్యోగులు, రాజకీయ వేత్తలు, మన దేశంవచ్చి, ఈ ప్రధాన కర్తవ్య నిర్వహణలో మనం సాధించిన విజయాలనుండి, చేసిన తప్పులనుండి గుణపాఠాలు నేర్చుకొనవెడితే ఎంత బాగుండును!

దురదృష్టవశాత్తు ఉభయ దేశాల మధ్య రాజకీయ సంబంధాలు చెడిపోయి వున్నందువల్ల, ఇవి ఒకదాని అనుభవం మరొకటి తెలుసుకొనే అవకాశం లేకుండా పోతున్నది.

కేసరపల్లి పంచాయతీకి భవననిర్మాణం

కేసరపల్లి, అక్టోబరు 2

కృష్ణాజిల్లా గన్నవరం సమితిలోని కేసరపల్లి గ్రామపంచాయతీవారు తమ పంచాయతీకి భవనాన్ని, ఒక గ్రంథాలయాన్ని, పార్కును, పెట్రోల్ మరుగు దొడ్లను కట్టించుటకు తీర్మానించారు.

అనంతపురం మున్సిపల్ ఆడిట్ రిపోర్టు వాయిదా

ఆఫీసుచేజిదాచారీపై విచారణ

అనంతపురం, అక్టోబరు 2

అనంతపురం మున్సిపల్ ఆఫీసు చేజిదాచువారి పైవిచారణ నిరవధికంగా 1959-60 ఆడిట్ రిపోర్టును కౌన్సిల్ ఆమోదించక వాయిదా వేసింది.

సెప్టెంబరు 29న వైస్ చైర్మన్ శ్రీ భూపాటి సుబ్బారావుగారి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశము జరిగింది. 1959-60 సం॥ ఆడిట్టు రిపోర్టు, అందుపై తీర్మానమిచ్చిన జవాబులను కౌన్సిల్ ఆమోదించక ఈ క్రింది తీర్మానమును ఆమోదించారు.

"ఆడిట్టు రిపోర్టుపై ఆఫీసువారి జవాబులు సంతృప్తికరంగా లేవు. ఆడిట్టర్లు ప్రతిసంవత్సరం ఆక్షేపణలు తెలుపుతున్నప్పటికీ, కౌన్సిల్ సభ్యులు పదేపదే సలహాలు చేస్తున్నప్పటికీ, తీసుకున్న నిర్ణయాలు అమలుపరచడం కాని జరుగలేదు. కాబట్టి ప్రభుత్వమువారు ఇందుకు సంబంధించిన ఉద్యోగులపై వెంటనే తగుచర్య తీసుకొనవలెనని కోరుచున్నాము."

ఈ తీర్మానమును జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ బి. గోపాలకృష్ణగారు ప్రతిపాదించగా ఏకగ్రీవముగా ఆమోదింపబడింది.

ఈవిధంగా యెన్నడుకూడా ఆడిట్టు రిపోర్టును ఆమోదించకపోవడము నేడు జరుగలేదని, ఆడిట్ రిపోర్టుపై చర్య తీసుకోవలసినదిగా కోరడం ఇదే ప్రథమమని తెలిసినవారుతిలుస్తున్నారు.

తీర్మానముపై శ్రీ గోపాలకృష్ణ, శ్రీ యస్. మునిరత్నం గారలు మాట్లాడుతూ ఒక రోడ్డు వేయకుండానే డబ్బు అదనపుశిస్తు ఆందోళన :

'చట్టముపసంహరించకుంటే సత్యాగ్రహం తప్పదు'

షేర్ మహమ్మద్‌పురం సమితి అఖిలపక్ష సదస్సు తీర్మానం

షేర్ మహమ్మద్‌పురం, అక్టోబరు 1

అన్యాయమూ, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమూ అయిన అదనపు శిస్తు చట్టాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనీ, అటు జరగనిచో సత్యాగ్రహం తప్పదని శ్రీకాకుళం జిల్లా షేర్ మహమ్మద్‌పురం అఖిలపక్ష సదస్సు తీర్మానించింది.

ఈ సదస్సు సెప్టెంబరు నెల 25 వ తేదీన ఎచ్చర్లలో జరిగింది. ఈసదస్సుకు 25 గ్రామాలనుండి 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధుల సమావేశానికి శ్రీ మొదలవలస సీతారాం (మొదలవలస పంచాయతీబోర్డు ప్రెసిడెంట్, అధ్యక్షుడు) గారు అధ్యక్షత వహించారు. తొలుత సదస్సులను శ్రీ దాసరి తేజేశ్వరరావు పరిచయం చేశారు. శ్రీ దాసరి గోవిందరాజులు యం. యల్. సి. మాట్లాడుతూ యీ బిల్లు రైతులకు ఏవిధంగా నష్టదాయకమో వివరించారు. షేర్ మహమ్మద్‌పురం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కూన సత్యనారాయణగారు మాట్లాడుతూ బిల్లు నుపసంహరించేవరకు ఆందోళన చేయాలని విజ్ఞప్తి చేశారు. సమితి సభ్యులు శ్రీ పప్పల అప్పారావు మాట్లాడుతూ సమితి పరిధిలోనున్న 5,6 గ్రామాలలో శిస్తులేట్లు ఏ విధంగా పెరిగినదీ సోదాహరణంగా వివరించారు. వివిధ గ్రామాలనుండి వచ్చిన ప్రతినిధులు కూడా చర్చలలో పాల్గొని ఈ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించక పోతే సత్యాగ్రహం చేస్తామని తెలియచేశారు. తరువాత కింది అఖిలపక్ష కార్యాచరణ కమిటీని ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ కూన సత్యనారాయణ (షేర్ మహమ్మద్‌పురం సమితి అధ్యక్షులు) ఉపాధ్యక్షులు: శ్రీ మొదలవలస సీతారాం (మొదలవలస పంచాయతీబోర్డు అధ్యక్షులు, అడ్వకేట్) శ్రీ మంతిన రామారావు (తోటపాలెం పంచాయతీబోర్డు అధ్యక్షులు) ప్రధాన కార్యదర్శి; శ్రీ పప్పల అప్పారావు (సమితి సభ్యులు) సహాయ కార్యదర్శులు: శ్రీ దువ్వల గోవిందరావు, (బ్లాక్ యువజన సంఘ కార్యదర్శి,) శ్రీ పింతిల సన్యాసిరావు (యువజన సంఘ అధ్యక్షులు, బురుజుపాలెం), సభ్యులతో చేరి మొత్తం 13 మంది.

తరువాత బహిరంగ సభకు శ్రీ కూన సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. జిల్లా అఖిలపక్ష కార్యాచరణ కమిటీ అధ్యక్షులు శ్రీ కిషగంటుల సుబ్బారావు, జిల్లా కమ్యూనిస్టునాయకులు శ్రీ బి. యస్. ప్రసాద్, శ్రీ దాసరి గోవిందరాజులు, శ్రీ యం. సత్యనారాయణ సభలో మాట్లాడారు.

వెంకటగిరి తాలూకా కమ్యూనిస్టుల సన్నద్ధత

వెంకటగిరి, అక్టోబరు 1

నెల్లూరుజిల్లా వెంకటగిరి పట్టణంలో అదనపు శిస్తుబిల్లుకు వ్యతిరేకంగా 40 మంది సత్యాగ్రహానికి తయారుగా వున్నట్లు, మరో 25 మంది వరకు ముందుకువచ్చేందుకు సిద్ధమని మాపనున్నట్లు వెంకటగిరి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం గమనించింది.

నెల్లూరుజిల్లా వెంకటగిరి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం శ్రీ ఎస్. రామకృష్ణమ్మగారి అధ్యక్షతన సెప్టెంబరు 29 న జరిగింది. అదనపుశిస్తు చట్టానికి వ్యతిరేకంగా సత్యాగ్రహానికి సిద్ధంగా వున్నామని 15 మంది పేర్లు యిచ్చారు.

యర్రగుంటపల్లి పంచాయతీ తీర్మానం

యర్రగుంటపల్లి, అక్టోబరు 3

పశ్చిమగోదావరిజిల్లా చింతలపూడి తాలూకా యర్రగుంటపల్లి పంచాయతీ సెప్టెంబరు 27 వ తేదీన సమావేశమై ప్రభుత్వం అధిక భూమి శిస్తు బిల్లును ఉపసంహరించుకోవలసిన తీర్మానం చేసింది.

ఏలూరుకుంది 9 గంటల ప్రాంతములో బయలుదేరి సత్తుపల్లి వెళ్ళు బస్సును ఆర్. టి. సి. వారు మరల నడిపించవలెనని, ఏలూరు - గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఆపవలదని తీర్మానించారు.

చింతలపూడి - అల్లిగల్లిగోళ్ళపాడు (2వ మైలురాయి) రోడ్డు నాలుగు వరుసలుగా విస్తరించి నప్పుడు ఎంచుకునే బాగుపడుతుందని హైవేస్ అధికారులకు కోరారు.

అదనపుశిస్తు ఆందోళన :

పంజాబు చేసిన ఘటనలున్నాయనీ, బాకీపడిన కంట్రాక్టరులకు మరల కంట్రాక్టులు యివ్వకూడదని చట్టమున్నా యిచ్చినారని, ఎంత వివరించినా అదంతా కంతోషమయిందని కౌన్సిల్ తీర్మానాలకు అతీగతీ లేదనీ విమర్శించారు. చర్చలో శ్రీయుతులు జ్వాలనయ్య, శేషాద్రి, యన్. రామారావు, బి. హనోక్, రప్పు, కె. ఆర్. బొలయ్య, పప్పూరు రామాచార్లు, గొంది నారయ్య మొదలగువారు పాల్గొన్నారు.

టీచర్లకు, జవాన్లకు మునిసిపల్ ఏరియాలో యింక్రిమెంటులు మంజూరు చేయుటకు తీర్మానించారు. (వి. వి.)

సభలు - సమావేశాలు

చింతలపూడి తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీ నెల 6 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు చింతలపూడి పార్టీ ఆఫీసులో జరుగుతుంది. 7 వ తేదీ సాయంత్రం వరకూ వుంటుంది. జిల్లానాయకులు శ్రీ నెక్కలపూడి రామారావు, శ్రీ సంకు అప్పారావు గారలు పాల్గొంటారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, అక్టోబరు 3

విజయవాడ వ్యవసాయ మార్కెటింగ్ ఆఫీసు నేడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకుధరలు. (ఒక క్వింటాల్: 100 కిలోలు గానూ లేక 220½ పౌనులు)

ధాన్యం		
సంబల్లు.	విజయవాడ	45-12
,,	కాకినాడ	43-47
అక్కర్యు:	విజయవాడ	37-75
,,	తాడేపల్లిగూడెం	36-84
,,	కాకినాడ	38-15
,,	ఆముదాలవలస	39-00
సన్నకృష్ణ కాటుకిలు:		
	తాడేపల్లిగూడెం	39-80
సన్నాలు:	ఆముదాలవలస	40-33
ములగోలుకులు:	నెల్లూరు	45-00
మిల్లు బియ్యం		
సన్నాలు	విజయవాడ	64-12
,,	ఆముదాలవలస	64-20
అక్కర్యు:	విజయవాడ	58-42
	తాడేపల్లిగూడెం	58-11
,,	కాకినాడ	58-27
,,	ఆముదాలవలస	59-09
సన్నకృష్ణ కాటుకిలు:		
,,	తాడేపల్లిగూడెం	64-19
సంబల్లు	కాకినాడ	70--66
,,	చిత్తూరు	77-78
ములగోలుకులు:	నెల్లూరు	71-50
వేరుశనగ		
కాయలు	విజయవాడ	64-00
,,	నంద్యాల	66-25
,,	ఆదోని	55-00
,,	విజయనగరం	51-19
పప్పు	విజయవాడ	85-00
,,	నంద్యాల	87-50
,,	ఆదోని	88-50
,,	విజయనగరం	82-67
నూనె	విజయవాడ	192-50
,,	నంద్యాల	170-00
,,	ఆదోని	174-70
,,	విజయనగరం	175-56
అపరాలు		
కందులు:	విజయవాడ	51-00
,,	గుంటూరు	54-00
,,	ఆముదాలవలస	48-38
మినుములు:	విజయవాడ	79-50
,,	గుంటూరు	100-00
,,	ఆముదాలవలస	73-12
పెసలు	విజయవాడ	47-00
,,	గుంటూరు	45-00
,,	ఆముదాలవలస	51-92
శనగలు:	విజయవాడ	46-00
బెల్లం		
మొదటిరకం,	అనకాపల్లి	70-00
మూడవరకం	అనకాపల్లి	65-00
మొదటిరకం,	చిత్తూరు	67-33
మూడవరకం	,,	59-00
జీడిపప్పు		
కేటుపాలెంలో:		
	అమెరికన్‌రకం	477-27
,,	దేశవాళీ	422-73
,,	బర్మలు	400-00
,,	ముక్కలు	318-18
మిర్చి		
దేశవాళి	గుంటూరులో:	260-00
జి. 2 రకం	,,	240-00
ఫ్యుల్ రకం	,,	250-00
నెయ్యి		
గుంటూరులో		580-00
పసుపు		
దుగ్గిరాలలో:	కొమ్ములు రు	149-75
	కాన్యాసు	131-00
కడపలో:	కొమ్ములు రు	150-00
	దుంపలు	136-25
జనపనార		
ఆముదాలవలస:	మొదటిరకం:	58-86
,,	రెండవ రకం	53-33
,,	మూడవ రకం	50-00
విజయనగరం	మొదటి రకం	58-95
,,	రెండవరకం	54-93
,,	మూడవ రకం	50-93
కొబ్బరికాయలు		
వెయ్యింటికి ధరలు		
1000 కి	కొత్తవి:	పాతవి:
రాజమండ్రి:	140-00	180-00
పాలకొల్లు:	155-00	190-00
విజయవాడ:	180-00	220-00

శ్రీ చదలవాడ బాతుగారి మరణం

ఆలమూరు, అక్టోబరు 2

పశ్చిమగోదావరి జిల్లా రాజమండ్రి తాలూకా పెరుగొండ బ్లాక్ ఆలమూరు గ్రామ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ చదలవాడ బాతుగారు మృతి చెందారు.

వీరు 1946 లో పార్టీలో చేరారు. ఆరోగ్యంగుండి కూడా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలో చాల పట్టుదలగా పాల్గొనేవారు. రహస్యరోజులలో కొరియర్ గా పనిచేశారు. జనరల్ ఎన్నికలలోను, పంచాయతీ ఎన్నికలలోను ఎంతో పట్టుదలగా వ్యతిరేక వర్గాలు వందలకొలది రూపాయలను హరిజన పేటకు యిచ్చి కొనాలని మాసి సప్పుడు వెయ్య

అరబ్ దేశాలన్నీ సోషలిస్టు శిబిరంవైపు చూడాల్సిన స్థితి

ఇజ్రాయల్‌కు అమెరికా మిసిలీల అమ్మకం ఫలితంగా ఏర్పడుతుందని పరిశీలకుల వ్యాఖ్య

కైరో, అక్టోబరు 3

ఇజ్రాయల్‌కు అణ్వస్త్ర మిసిలీలను అమ్మడానికి అమెరికా నిర్ణయించు కొనడంవల్ల అరబ్ దేశాలన్నీ సైనిక సహాయానికై సోషలిస్టు శిబిరం వైపుకు చూడవలసినస్థితి రావచ్చునని ఇక్కడి అరబ్‌దేశాల పరిశీలకులు నేడు వ్యాఖ్యానించారు.

మిసిలీలను అమ్మడానికి అమెరికా సిద్ధపడటం మధ్యఆసియా చరిత్రలో ఒక ముఖ్య మైన మలుపు వంటిదని పరిశీలకులు భావిస్తున్నారు.

సైనిక సహాయానికై అరబ్ దేశాలన్నీ పశ్చిమదేశాలకు బదులుగా సోవియట్ యూనియన్ వైపుకు చూడవలసి వస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. అమెరికా నిర్ణయం ఫలితంగా అరబ్ దేశాలన్నీ సోషలిస్టు శిబిరం వైపుకు మొగ్గవలసిన పరిస్థితి వస్తుందని భావిస్తున్నారు.

అమెరికా నిర్ణయం, ఇజ్రాయల్ పక్షం తిరుగుబాటు ఒక పెద్ద రాజ్యం ఏకపక్షంగా కోక్యం కలిగించుకోవడమేనని వారంటున్నారు. దీనివల్ల నూతన సంక్షోభం రావచ్చునని, ఈ ప్రాంతంలో అయుధపోటీ ప్రారంభం కావలదని అరబ్ నాయకులు భయపడుతున్నారు.

తనతో సంప్రదించకుండా ఈ నిర్ణయం అమెరికా తీసుకొన్నందుకు బ్రిటన్ ఇంతకుముందే తన అసమ్మతిని వ్యక్తపరచింది. అమెరికా నిర్ణయంవల్ల జోర్డాన్‌వంటి తన ఉపగ్రహ దేశాలు విస్సన్నా చెందుతాయేమోనని బ్రిటన్ ఆందోళన. ఇంకా నాణ్యమైన ఆయుధాలను ఆరబ్‌లు కోరకోవచ్చునని బ్రిటన్ ఆందోళన చెందుతున్నది.

అమెరికా దర్యకు అరబ్ రాజ్యాల రాజధానులన్నింటిలోనూ తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇజ్రాయల్‌ను అరబ్ దేశాలు అనుమానించడం ఇంకా పెరగవచ్చు.

ఇజ్రాయల్‌కు అమెరికా రాకెట్లు

ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి విమర్శ

బీరూత్, అక్టోబరు 3

ఇజ్రాయల్‌కు రాకెట్లు అందచేసి యుద్ధసన్నద్ధం చేస్తున్నదని ఐక్యఅరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫౌజి నేడు బీరూత్‌లో అమెరికాను విమర్శించారు.

14 సంవత్సరాలుగా తేలకుండా వుండివున్న పాలస్తీనా అరబ్ కాందిశీకుల సమస్యను పరిష్కరించవలసిందిగా ఆయన బీరూత్‌కు విజ్ఞప్తి చేశారు.

ఇండోనీషియాకు రాకెట్లు

నిపుణులకు రష్యాలో శిక్షణ

జకార్తా, అక్టోబరు 3

ఇండోనీషియా నౌకాదళం భూమి మీదనుండినడపబడే రాకెట్లను ఈ నెలలో కొనోల్పుకుంటుందని నేడిక్కడ వెల్లడయింది.

నౌకాదళాధిపతి కమాండర్ అలి సాద్కిన్ నేడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రపంచదక్షిణార్ధగోళంలో రేడియోలో సదసబడెరాకెట్లు వుండే దేశం ఇండోనీషియా ఒక్కటే అని అన్నారు.

ఆరేడు వందల మందిని రష్యాకు 18 నెలల క్రితం పంపించామని, వారు పూర్తి శిక్షణ పొంది ఇక్కడ తమ బాధ్యతలను స్వీకరించడానికి వచ్చారని ఆయన వెల్లడించారు.

కాంబోడియాపై థాయ్‌లాండ్ బెదిరింపులు

వియన్నా, అక్టోబరు 3

థాయ్‌లాండ్ తమ దేశంపై దాడి చేస్తుందని కాంబోడియా ప్రధాని నరోదమ్ సిహనూక్ నేడు ఆరోపించారు. థాయ్‌లాండ్ తమ సరిహద్దులపై సైన్యాన్ని కేంద్రీకరించి, తమ దేశంలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు.

ఆక్సుఫర్డు ఘటనలపై డా. కాస్ట్రో

హవానా, అక్టోబరు 3

మిసిసిపీలోని ఆక్సుఫర్డులో జరిగిన ఘటనలకు, క్యూబా విప్లవాన్ని నాశనం చేయాలని కలలుగనే అమెరికా వారికి సంబంధం వున్నదని క్యూబా ప్రధాని కాస్ట్రో ఒక రేడియో ప్రసారంలో అన్నారు.

అ. భా. సమాజ్‌వాదీ యువక్ సభ

హైదరాబాద్, అక్టోబరు 3

సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన వున్న అఖిలభారత సమాజ్‌వాదీ యువక సభ నాల్గవజాతీయ సమావేశం ఈ నెల 5 వ తేదీ నుండి 7 వ తేదీవరకు హైదరాబాదులో జరుగుతుంది. సమావేశాలు ఐదవ తేదీ సాయంకాలం 5 గంటలకు డా. రామమనోహర్ లోహియా ప్రారంభించారు.

భాషా సమస్య, భారత - చైనా సరిహద్దు సమస్యల్లాంటి జాతీయ ప్రాధాన్యంగల సమస్యలను వారు చర్చించుతారు.

ఉన్నత కులాలకు, వెనకబడ్డవారికి మధ్య వివాహాలు జరగాలన్న ఒక తీర్మానాన్ని కూడా సభవారు చర్చించనున్నారు. అటువంటి వివాహాలు చేసుకున్నవారిని ప్రభుత్వ ఉద్యోగాలకు అన్నిటికన్నా మంచియోగ్యతగల వారిగా గుర్తించాలని వారు కోరనున్నారు.

నల్గొండ జిల్లా పారాడ హత్యకేసు

అరుగురిని జామీనుపై విడుదలచేస్తూ హైకోర్టు ఉత్తరువు

హైదరాబాద్, అక్టోబరు 3

నల్గొండతాలూకా పారాడ గ్రామ హత్య కేసులో నిందితులలో ఆరుగురికి నేడు హైకోర్టు జామీన్ మంజూరు చేసింది. తాము కమ్యూనిస్టులమనీ, తమపై రాజకీయ కక్షతో ఈ హత్యా నేరం ఆరోపించబడిందనీ నిందితులు వాదించారు.

23-4-62 న నల్లగొండ తాలూకా పారాడ గ్రామస్థుడు అనంతరెడ్డిని హత్య చేశారని పదముగ్గురు కమ్యూనిస్టు కార్యకర్తలపైన 302 సెక్షను క్రింద కేసు పెట్టారు. మునిఫ్ కోర్టులో ఒక ప్రత్యక్షసాక్షి వాంగ్మూలం తీసుకొని కేసు విచారణ కొరకు సెషన్సు కోర్టుకు పంపబడింది. కేసు విచారణ 19-10-62 కు వాయిదా పడింది.

కేసులో నిందితులు (యుక్తులు: (1) నవలి పెద్దిరెడ్డి, (2) బద్దం సర్దార్యా, (3) మేరి లింగయ్య, (4) కోటేటి బయన్న (5) గుండి బోయిన చంద్రయ్య (6) యార్గ అంజయ్య (7) నల్లమాడ రాములు (8) బి చంద్రయ్య (9) దూదికుల హనీఫ్ (10) మంతా వెంకటు (11) చెల్కపల్లి నారాయణ (12) చెక్కపల్లి బుచ్చయ్య (13) కోటేటి ఎల్లయ్య.

ఈ నిందితులు మునిఫ్ కోర్టులోను, తరువాత సెషన్సు కోర్టులోను తమను జామీనుమీద విడుదల చేయవలసినదని మరియు, తమపై చేరను రుజువయ్యే ఆధారాలు ఏమీలేవని పిటిషన్ పెట్టుకోగా వారి రెండు కోర్టులూను తోసివేసినవారు.

తిరిగి నైనిందితులు తమపై ఈ నేరము రాజకీయ కక్షతో మోపబడినదని, ప్రత్యక్షసాక్షులుగా పోలీసు వారు చూపుతున్నవారు మరణించిన వారి దగ్గరి బంధువులుగానీలేక వారి అనుచరులుగాని అయివున్నారు.

కంప్లయింటులో పైనుదహరించిన 13 వ్యక్తులలో 1 నుంచి 7 వరకు మాత్రమే శిక్షా సంఘం ఆమోదించింది.

ఈ రకంగా రణ సహకారం చేయవలసిన ఆవశ్యకతను గురించి ఆంధ్ర ఆంధ్ర మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రణాళిక సంఘానికి నివేదించడానికి సోమవారం వాడుయిక్కడ ప్రయత్నించాను.

ప్రస్తుత ప్రణాళిక ఖర్చు కు రామ్రంలో మరో రెండు కోట్ల రూపాయలను సంపాదించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని కూడా ఆయన చెప్పారు.

తుంగభద్రప్రాజెక్టుకు (ఒకకోటి) మరికొంత నిధులు, ఎస్సారెస్పీ కు (ఒకకోటి) మంజూరు, విశాఖపట్టణాలకు పిటి సరఫరా పథకాలకు (ఒకకోటి) కేంద్ర రుణం ఉద్దేశించబడింది.

శ్రీకాకుళంజిల్లా మామిడిపల్లిలో యువజనసంఘం ఆధ్వర్యాన 30 మంది విద్యార్థులుగల వయోజన పాఠశాల ప్రారంభమయింది.

ఇంగ్లీషు వ్యతిరేక మహాసభ

అక్టోబరు 12 నుండి హైద్రాబాద్‌లో

హైదరాబాద్, అక్టోబరు 3

1965 తరువాత ఇంగ్లీషుకు తోటి అధికారభాషగా కొనసాగించడానికి ప్రవేశపెట్టబోతున్న శాసనాన్ని వ్యతిరేకించేందుకు తీసుకోవలసిన చర్యలను చర్చించేందుకు యిక్కడ అక్టోబరు 12వ తేదీన అఖిలభారత 'ఇంగ్లీషు బహిష్కరణ' మహాసభ జరుగుతున్నది.

మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభకు దేశంలోని అన్నిప్రాంతాల నుండి షుమారు రెండు వందలమంది ప్రతినిధులు హాజరు కాగలరని ఆశించుతున్నారు.

మహాసభకు గుజరాత్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ శ్రీ మనుభాయి దేశాయి అధ్యక్షతవహించుతారు.

ప్రఖ్యాత శాస్త్రవేత్తి డాక్టర్ సత్యేన్ బోసు మహాసభను ప్రారంభించుతారు. సోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా సభలో పాల్గొంటారు.

మాస్కోలో భారత ప్రతినిధివర్గం

మాస్కో, అక్టోబరు 3

ప్రస్తుతం సోవియట్ నిసందర్శిస్తూన్న భారత వర్తక ప్రతినిధివర్గం గౌరవార్థం మాస్కోలోని భారత వాణిజ్య ప్రతినిధి దినకర హెబ్బాడి నేడొక విందు చేశారు. సోవియట్ విదేశ ఎగుమతి శాఖలో పశ్చిమ, ఆగ్నేయాసియా దేశాలతో వర్తక విభాగం అధిపతి విక్టర్ స్పాందర్యాన్ ఈ విందులో పాల్గొన్నారు. వచ్చే సంవత్సరానికి ఉభయదేశాల మధ్య ఎగుమతి, దిగుమతి సరకుల జాబితాను నిర్ణయించుకోడానికి భారత వర్తక పారిశ్రామిక శాఖ సహాయ కార్యదర్శి యస్. ఈశ్వరా నాయకత్వాన ప్రతినిధివర్గం మూడుకోజుల క్రితం మాస్కో వచ్చింది.

త్రైపాక్షిక మహాసభల నిర్ణయాలపట్ల రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ మందలింపు

హైదరాబాద్, అక్టోబరు 2

కార్మిక త్రైపాక్షిక మహాసభలు, ప్రత్యేకించి గత ఆగస్టు నెలలోజరిగిన మహాసభ చేసిన నిర్ణయాలపట్ల వివిధరాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న నిర్లక్ష్యవైఖరిని కేంద్ర కార్మికమంత్రిత్వశాఖ మందలించినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

వివిధ రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కార్మికమంత్రిత్వశాఖ ఈ విషయమై సర్క్యులర్లను పంపించింది.

మహాసభలు చేసిన నిర్ణయాలను ఎంతవరకు అమలు జరిపిందీ తెలియజేస్తూ మూడు మాసాలకొకసారి రిపోర్టులు పంపించాలని కార్మికమంత్రిత్వశాఖ కట్టిగా కోరినట్లు తెలుస్తోంది.

కాంట్రాక్టు కూలీపద్ధతిని రద్దు చేయాలన్న నిర్ణయాన్ని ఎంత వరకు అమలు జరిపింది ప్రత్యేకంగా తెలియజేయవలసిందిగా సెప్టెంబరు మొదటి వారంలో పంపిన సర్క్యులర్‌లో రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రంకోరింది.

పైగా, ప్రభుత్వ రంగాలు రెంటిలో సంబంధించిన నివేదికలు ఈ విషయమై పంపాలని కోరింది. కాంట్రాక్టు కూలిపద్ధతిని రద్దుచేయాలని 1961 లో జరిగిన 14 వ కార్మిక మహాసభ నిర్ణయించింది. (వి. వి.)

నష్టపరిహారం కోరే హక్కు చైనాకులేదని భారతదేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 3

"భారతదేశంపైన చైనా ఎన్ని ఆరోపణలు, దురాక్రమణ బెదిరింపులు చేసినప్పటికీ భారత భూభాగాన్ని చైనా సైనికులు అతిక్రమించినట్లయితే భారత దేశంఖచితం గా (ప్రతిఘటిస్తుంది)" అని సెప్టెంబరు 25వ తేదీన చైనాకు భారత ప్రభుత్వం ఒక పత్రం పంపింది.

మక్ మోహన్ రేఖను కవ్వింపు తత్వంతో అతిక్రమించడమే గాక, భారత సైనికులపై కాపాలని చైనా దాడి చేసి వారికి నష్టం కలిగించిందని భారతపత్రం ఆరోపించింది.

థోలా గస్తీ కేంద్రానికి, చైనా సైనికులకుమధ్య జరిగిన కాల్పుల్లో చెరియులు మరణించి నందుకు భారత ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలనీ, క్షమాపణ చెప్పుకోవాలని కోరే హక్కు చైనాకు లేదనీ భారత ప్రభుత్వం తన పత్రంలో తెలియజేసింది.

సెప్టెంబరు 17, 20 తేదీల్లో జరిగిన రెండు ఘటనలను పురస్కరించుకొని చైనా ప్రభుత్వం 21వ తేదీన పంపిన రెండు పత్రాలకు సమాధానంగా భారత ప్రభుత్వం ఈ పత్రాన్ని అందజేసింది.

"దురాక్రమణ కార్యకలాపాలను" విడనాడవలసిందిగా తమ సైనికులకు ఆదేశాలివ్వవలసిందిగా చైనాను భారత ప్రభుత్వం కోరింది. "భారత-టిబెట్ సరిహద్దు అయిన థాగ్లాగిడ్డ్‌కి ఉత్తరంగా మా భూభాగంలోకి మీ సేనలను పిలిపించండి" అని పత్రంకోరింది.

"చైనా సైనికులు చేస్తున్న దురాక్రమణ, దాడులవల్ల కలిగే అన్ని పరిణామాలకు చైనాదే బాధ్యత అని భారత ప్రభుత్వం భావిస్తున్నది"అని పత్రంలో ఉన్నది.

17 వ తేదీ ఘటనకు సంబంధించిన వివరాలను తెలియపరచిన తర్వాత "ఆ ఘటన భారత సైనికులచిస్పృత దురాక్రమణ, పెచ్చరిల్లిన సైనిక విస్ఫోటనమే"అని చైనా తనపత్రంలో తెలియపరచింది.

పశ్చిమ భాగంలోవలెనే తూర్పు, మధ్యభాగాల్లో కూడా రక్షణ చర్యలు తీసుకోవలసిందిగా సరిహద్దు గార్డులకు చైనా ప్రభుత్వం ఉత్తరువులు పంపిందని చైనా పత్రం చెప్పింది.

సెప్టెంబరు 20 ఘటనలో చైనా ఆఫీసరు తుపాకిగుండు దెబ్బతిని మరణించాడని రెండో పత్రంలో చైనా వివరించింది. మరో సిపాయికి గాయాలు తగిలాయన్నది.

ఆ పత్రంలో చైనా ఇంకా ఇలా తెలియజేసింది:

"చెన్‌జావో కంటెనకు పశ్చిమాన గల చైనా సరిహద్దు గస్తీసైనికులను భారతకులు ఇంకా చుట్టుముట్టే ఉన్నారు. వారు తక్కినవారితో సంబంధాలు కోల్పోయారు.

చెడాంగ్ ప్రాంతం పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది. యుద్ధజ్వాల లక్కడ రేకెత్తవచ్చు.

భారత ప్రభుత్వం తన దాడిని వెంటనే ఆపుచేయాలి. క్షమాపణ చెప్పుకోవాలనీ, నష్టపరిహారం చెల్లించాలని భారత ప్రభుత్వాన్ని కోరే హక్కు చైనాకు ఉన్నది.

చైనాకోర్కెను భారత ప్రభుత్వం అంగీకరించకపోతే చెజాకోకు పశ్చిమాన ఉన్న గార్డులను రక్షించుకు వెందుకు, అవసరమైన రక్షణ చర్యలు చైనా తీసుకోవలసి ఉంటుంది"

నేఫా ప్రాంతంలో ప్రశాంతత

అధికార ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 3

నేఫా ప్రాంతంలోని థోలాపద్దగత సోమవారం మధ్యాహ్నంనుండి భారత చైనా సైనికులమధ్య కాల్పులు జరగలేదని నేడిక్కడకు చేరిన వార్తలనుబట్టి తెలుస్తోంది.

ఈ విషయాన్ని నేడిక్కడ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఆయూబ్‌తో శ్రీ దయాళ్ సమావేశం

రావల్పిండి, అక్టోబరు 4

పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ రాజేశ్వర దయాళ్ నిన్న పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్‌ను ఆయన బసవద్ద కలుసుకున్నారు. పాకిస్తాన్‌లో హైకమిషనర్ పదవీ విరమణకు ముందుగా శ్రీ దయాళ్ ఆయూబ్‌ఖాన్‌ను కలుసుకున్నారు. శ్రీ దయాళ్ వెంట ఆయన పత్నియూ కూడా వుంది.

'మంత్రివర్గ ఖాళీని నింపే ప్రశ్నే లేదు'

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ఏర్పడిన ఖాళీని 1963 వరకూ నింపే ప్రశ్నేలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

శ్రీ పళ్ళంరాజు మంత్రిత్వశాఖ ఖాళీని తొలగించి పంపించవలసిందిగా కోరానని ముఖ్యమంత్రి తెలియజేశారు. అటవీ, మత్స్య, పశుసంక్షేమ శాఖ మంత్రిగా శ్రీ పళ్ళంరాజు వ్యవహరించినసంగతి పాఠకులకు తెలిసిందే.

ఈ శాఖలను ఎలా పంపిణీ చేయాలో లేక, మొత్తం మంత్రిత్వశాఖలనే పునర్వ్యవస్థీకరించాలో అన్న అంశాలపై తానింకా ఒక నిర్ణయానికి రాలేదన్నారు.

పాక్ విద్యార్థుల నిరాహారదీక్ష

కరాచీ, అక్టోబరు 3

కరాచినుండి వెళ్ళగొడుతూ 12 మంది విద్యార్థులపైన పాకిస్తాన్ ప్రభుత్వం చేసినఉత్తరువును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ తొమ్మిదిమంది విద్యార్థులు, ఒక విద్యార్థినితో సహా నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఇద్దరు విద్యార్థులు గత సోమవారం నాడే నిరాహారదీక్ష ప్రారంభించారు. తక్కిన వీడుగురు నేడు ప్రారంభించారు.

వడ్డీలేకుండా అప్పు

వృత్తి కళాశాల విద్యార్థులకు మద్రాసులో పథకం

మద్రాసు, అక్టోబరు 3

వృత్తి కళాశాలల్లో చదువుకొనే విద్యార్థులకు వారి తల్లిదండ్రులు సాంవత్సరిక ఆదాయం పదిహేను వందల రూపాయలు అంతకు తక్కువ వున్న పక్షంలో వడ్డీ లేకుండా అప్పు నివ్వడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది.

పాకిస్తాన్ మాజీ రాజకీయ వేత్తలు

రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనరాదనిమంత్రి బెదరింపు

రావల్పిండి, అక్టోబరు 3

సైనిక ప్రభుత్వ ఎన్నికల ఆర్డినెన్సు ప్రకారం అనర్హులైన మాజీ రాజకీయ వేత్తలు ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లోనూ పాల్గొనరాదని పాకిస్తాన్ హోంశాఖా మంత్రి హబిబుల్లాఖాన్ అన్నారు.

గతరాత్రి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆలాంటి వ్యక్తులు జాతీయసంఘటనలో పాల్గొనడం జాతీయ శాసనసభ ఆమోదించిన పార్టీల చట్టంలోని నిషేధపు అంశాల కిందికి వస్తుందని ఆయన అన్నారు.

అణ్వాస్త్రాలని వేధానికి కేరళ నాయకుల విజ్ఞప్తి

తిరువనంతపురం అఖిలపక్ష సభలో నాయకుల ప్రసంగాలు

తిరువనంతపురం, అక్టోబరు 3

అణ్వస్త్ర పాటవ పరీక్షలు వల్ల నా, అగ్రరాజ్యాల మధ్య ఆయుధాల పోటీ వల్లనా మానవాళి మనుగడకు ప్రమాదం వస్తున్నదని గుర్తించి ఇక్కడ నేడు జరిగిన బహిరంగసభలో కేరళకు చెందిన వివిధ పార్టీల రాజకీయ నాయకులు తమ ఆందోళనను వెలిబుచ్చారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను ఆపుచేయాలని కోరడానికిగాను ఇక్కడ వివిధ రాజకీయపార్టీలు, భారత్ సేవక్ సమాజ్, కేరళ గాంధి స్మారకనిధి, కేరళ శాంతి సమితుల సంయుక్త ఆధ్వర్యాన ఈ బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిలుపుదల చేయాలని కోరూ సంతకాల కార్యక్రమం కూడా ఈ సభలో నేడిక్కడ ప్రారంభమైంది.

సభకు కేరళ పరిశీలనమంత్రి కె. ఎ. దామోదరమీనన్ అధ్యక్షత వహించారు

సభలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి ఎం.పీ.ఫిలిప్, కేరళ పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ పి.యమ్ కున్హిరామన్ తదితరులు ప్రసంగించారు.

ఇండియా, తదితర తటస్థ రాజ్యాలు జెనీవా నిరాయుధీకరణ సమావేశంలో చేసిన ప్రతిపాదనల ప్రాతిపదిక ననుసరించి అణ్వస్త్రాల నిషేధానికి అగ్రరాజ్యాలు ఒక వొప్పందానికి రావాలని కోరుతూ సభలో ఒక తీర్మానం చేశారు.

ఈ వొప్పందం సమగ్ర, సంపూర్ణ నిరాయుధీకరణకు దోహదం కావలదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

వాతావరణం

మద్రాసు, అక్టోబరు 4

6 వ తేదీ ఉదయంవరకు సూచన: కోస్తా ఆంధ్రప్రాంతంలో ఒకటి రెండు ప్రదేశాలలో మోస్తరు వర్షాలు పడతాయి. రాయలసీమలోని అన్నిజిల్లాలలో అక్కడక్కడ ఒకటి రెండు వర్షాలుపడతాయి. తెలంగాణాలో వాతావరణం పొడిగా వుంటుంది. తరువాత రెండురోజుల్లో పెద్దమార్పు వుండదు.

"తారాసింగ్ వోటమితో సిక్కులకు విముక్తి"

సంత్ ఫతేసింగ్ వ్యాఖ్య

అమృతసర్, అక్టోబరు 3

సిక్కు ప్రజానీకంలో నేడున్న నిస్పృహను, ఆశాభంగాన్ని పోగొట్టేందుకు ఒక చర్యగా శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ నుండి తారాసింగ్ గ్రూపును తొలగించివేయడాన్ని సంత్ ఫతేసింగ్ నేడిక్కడ పేర్కొన్నారు.

శ్రీ ఫతేసింగ్ ఒక ప్రకటన చేస్తూ యిలా అన్నారు:

"పంజాబీ భాషారాష్ట్రాన్ని సాధించేంత వరకు ఆమరణ నిరాహార దీక్షను సాగించగలనని మాస్టర్ తారాసింగ్ అకాలీ తఖ్‌ఖ్ వద్ద ప్రమాణం తీసుకొని, దాన్ని భంగపరచారు. తత్ఫలితంగా సిక్కులలో నిస్పృహ, ఆశాభంగం ఏర్పడ్డాయి. ఇప్పుడు తారాసింగ్ గ్రూపు వోడిపోవడంవలన సిక్కు జనసామాన్యానికి విముక్తి ఏర్పడింది."

శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీకి నిన్న జరిగిన ఎన్నికల్లో ఫతేసింగ్ గ్రూపుకు అధ్యక్షపదవి, సీనియర్, జూనియర్ ఉపాధ్యక్ష పదవులు, ప్రధాన కార్యదర్శి పదవీ లభించాయి. అంతేగాక కార్యవర్గంలో 11 మంది సభ్యులలోనూ, ఆరుగురు సభ్యులు ఫతేసింగ్‌కు చెందినవారు.

'రాజకీయాల నుండి విరమించుకోను'

— తారాసింగ్

అమృతసర్, అక్టోబర్ 3

ఇపుడు సిక్కులున్న క్లిష్టపరిస్థితిలో రాజకీయాల నుండి తాను విరమించుకొనే సమస్య ఉదయించబోదని మాస్టర్ తారాసింగ్ నేడు పత్రికల వారితో అన్నారు.

రాజకీయాలలో ప్రభుత్వం జోక్యం కల్గించుకొంటున్నదనీ, ఇందుకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడానికి తాను బహిరంగ సభలను, సమావేశాలను ఏర్పరచుతానని అన్నాయి.

ప్రెస్సు ఆఫ్ ఇండియా పత్రికల సమ్మె

బొంబాయి, అక్టోబరు 3

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ "ప్రెస్సు ఆఫ్ ఇండియా" గ్రూపు పత్రికల సమ్మె పరిష్కారానికై, నేడుకూడా మధ్యవర్తిత్వ వ్యవహారాలు కొనసాగించారు.

ఆయన కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శియైన శ్రీ యస్. వై. కొలాట్కర్‌ను నేడు రెండుసార్లు కలుసుకొని చర్చించారు. పి. యస్. పి. నాయకుడు శ్రీ యస్. యం. జోషి, కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ ఎస్. జి. పాట్కర్‌లు కూడా ఈ సందర్భంగా శ్రీ కొలాట్కర్‌తో వున్నారు.

శ్రీ కొలాట్కర్ కేంద్రకార్మిక మంత్రి పి. టి. ఐ. ప్రతినిధితో మాట్లాడుతూ, ముఖ్యమంత్రితో తాను జరిపిన చర్చలు అసంపూర్ణంగానే మిగిలినందువల్ల, తిరిగి రేపు ముఖ్యమంత్రిని కలుసుకొంటామని చెప్పారు.

ఈ పత్రికలని న్యాయాధికారి వైస్ చైర్మన్ కోర్టుకు కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ జె. పి. జెయిన్ నేడు ముఖ్యమంత్రిని తాను కలుసుకోనేదని పత్రికల వారితో చెప్పారు. ముఖ్యమంత్రిని నిన్న కలుసుకున్న పుడు, ఈ వివాదానికి సంబంధించిన అన్ని సమస్యలను మధ్యవర్తి పరిష్కారానికి పంపించాలని ప్రభుత్వానూచించిందని, అందుకు తానుఅంగీకరించినట్లూ ఆయన వెల్లడించారు. అయితే ఆ విషయమై ముఖ్యమంత్రినుంచి నేడు తన కెట్టి వర్తమానం రాలేదని ఆయన చెప్పారు.

ప్రెస్సు ఆఫ్ ఇండియా పత్రిక కార్యాలయానికి సమీపంలో వున్న ఆజాద్ మైదానంలో నేటి సాయంత్రం జరిగిన బహిరంగ సభావేదికపై, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు సంబంధించబడ్డ 7 సంఘాల కార్మికులు ఈ పత్రిక కార్యాలయం ముందు పది నిమిషాలపాటు ప్రదర్శన చేశారు. ఈ పత్రికకు సంబంధించిన కార్మికులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

పంజాబులో వరదల వలన అపార నష్టం

87 గురి మృతి. 1.00 పశువులు ఆహుతి, 21 లక్షల యకరాల్లో పంటనష్టం

చండీగఢ్, అక్టోబరు 3

పంజాబులో యిటీవల వచ్చిన వరదల్లో 87 మంది చనిపోయారని నేడు వెలువడిన అధికార ప్రకటలోన అంచనా వేశారు.

ఈ వరదల్లోనే పదమూడు వందల పశువులు చనిపోయినట్లు కూడా అంచనా వేస్తున్నారు.

ఈ వరదలకు 35 లక్షల జనాభా గలిగిన 7676 గ్రామాలు గురైనాయి. 21 లక్షల యకరాల్లోని పంట ఈ వరదలవలన దెబ్బతిన్నది.

ఒకలక్షా 40 వేల హరిజనులఇండ్లతో సహా రెండులక్షల యిండ్లు ఈ వరదల్లో దెబ్బతిన్నాయి ప్రస్తుత అంచనా అనుసరించి నష్టం 40 కోట్ల రూపాయల వరకు వుండగలదని అనుకొంటున్నారు.

శాసనసభ శీతాకాల సమావేశం

నవంబరు 19 నుండి ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 3

నవంబరు పందొమ్మిదవ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాలసమావేశం, రాష్ట్ర గవర్నరయిన జనరల్ శ్రీ నాగేష్ ఉపన్యాసంతో ప్రారంభమవుతుంది.

శాసనసభ శీతాకాల సమావేశంలో గుల్బర్గా మిండన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం వున్నది. మున్సిపల్ కార్పొరేషన్ బిల్లు, పంచాయతీల బిల్లు, జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల బిల్లు, సహకార సంఘాల బిల్లులు శాసనసభ ముందుకువస్తాయని అనుకుంటున్నాం. ఈ బిల్లులన్నీ ఇప్పటికుంటుంటు సెలెక్ట్ కమిటీల ముందున్నాయి.

సమావేశం ఒక పక్షం రోజులు సాగుతుంది.

శాంతిప్రసాద్ జైన్ అప్పీలు త్రోసివేత

విదేశ మారకద్రవ్యం కేసులో సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 4

సుప్రసిద్ధ కోటీశ్వరుడు శ్రీ శాంతిప్రసాద్ జైన్ వద్ద దొరికిన 1990 డాలర్ల చెక్కును జప్తు చేయాలనీ, విదేశ మారకద్రవ్య నిబంధనలు ఉల్లంఘించినందుకు ఆయనకు 18 వేల రూపాయలు జరిమానా విధించాలనీ విదేశమారకద్రవ్యం అప్పిలేట్ బోర్డు ఇచ్చిన తీర్పుపై ఆయన చేసిన అప్పీలును సుప్రీం కోర్టులను త్రోసివేసింది.

తీర్పునిస్తూ న్యాయమూర్తి వాంచూ తన తీర్పులో ఇలా అన్నారు:

"తనవద్దవున్న విదేశీ మారకద్రవ్యం ఎంతో రిజర్వు బ్యాంకుకు తెలియచేయాలని విదేశీ మారక నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. శ్రీ జైన్ అలా చేయలేదు.

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొత్తగడ్డ రాజగోపాలరావు, ఏటూరు ఎల్లమూర్తి, విశాలాంధ్ర పత్రిక సమితి తరపున ఎడిటర్, ప్రెస్ అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర అచ్చు (పబ్లిషర్), విజయవాడ-4

నందులూరు పంచాయతీ పునర్నిర్మాణం

హైద్రాబాద్, అక్టోబరు 3

విశాఖపట్నం జిల్లా శింగవరం కోడంతాయా కా నందులూరు పంచాయతీని నందు నే పునర్నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. (వి. వి.)

వేకో విరేచన టాబ్లెట్ కడుపులో మెలిపెట్టదు.

తియ్యగావుండును అన్నికొట్లలోదొరకును. ఇండియన్ డ్రగ్ కంపెని, విజయవాడ-2

డాక్టర్‌గా నుండండి

ఇంటివద్ద పోస్టుద్వారా హోమియోపతిలో వర్సనుంటు రిజిష్టర్డు కాలేజీ డిప్లొమా పొందండి. ప్రవేశ స్కెచ్చిన్ ఉచితము. వివరములకు:

INDIAN HOMOEOPATHIC COLLEGE (VAV) JULLUNDUR CITY.

ఒంగోలు పంచాయతీ సమితి

ఒక సంవత్సరంవరకు రద్దుచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వు

హైద్రాబాద్, అక్టోబరు 3

గుంటూరు జిల్లా ఒంగోలు పంచాయతీ సమితిని 1962 సెప్టెంబరు 26 వ తేదీనుండి ఒక సంవత్సరంవరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దుచేసినట్లు ప్రకటించింది. (వి. వి.)

శాసనమండలి సమావేశం వాయిదా

హైద్రాదాద్, అక్టోబరు 3

1962 మార్చి 20 వ తేదీ ప్రారంభమయిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఆరవ సమావేశం సెప్టెంబరు 27 వ తేదీ నుండి వాయిదా పడ్డట్లు రాష్ట్ర గవర్నర్ ప్రకటించారు. (వి. వి.)

తెనాలి-కోలూరు బస్సు కండక్టరు వి. ఎస్. టి. యు. సి. నాయకుడు, అయిన ఎ. అంజయ్య విమర్శకుడ్డ డబ్బు తీసుకొని టిక్కెట్లు ఇవ్వనందున నిన్ను చెకింగు ఇన్ స్పెక్టర్లు పట్టుకొని కేసు పెట్టినట్లు తెలుస్తున్నది.

క్రోసూరులో కలరా 8 మంది మరణం

సత్తెనపల్లి, అక్టోబరు 2

సత్తెనపల్లి తాలూకా క్రోసూరు గ్రామంలో సెప్టెంబరు ఆరువారంలో కలరా వలన 8 మంది చనిపోయారు. మరొక 20 మంది కలరా లేగిలి ప్రస్తుతం కోలుకుంటున్నారు. స్థానిక పాఠశాలలు మూసివేశారు.

ఆరోగ్యశాఖవారు టీకాలు వేశారు.

సత్తెనపల్లి పట్టణంలోనూ కలరా వున్నది. తాలూకాలో అనేక గ్రామాలలో కలరా, మశూచి మొదలగు అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఇటీవల పెద్ద వర్షాలవలన ఏర్పడిన ముసుగువల్ల, యితరచోట్లనుండి వచ్చే వారికలు యీ జబ్బు వచ్చినట్లు అనుకుంటున్నారు.

ఆయుర్వేద కళాశాల విద్యార్థుల నిరాహార దీక్ష

హైద్రాబాద్, అక్టోబరు 3

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థి అయిన శ్రీ మోహన్ రాజు ఆమరణ నిరాహార దీక్ష పూనాడు. నేటితో ఆయన నిరాహార దీక్ష పూని మూడు రోజులు పూర్తి అయ్యాయి.

నిరాహారవ్రతం మొదలైన మొదటి రోజున శ్రీ ప్రభాకరగుప్త, రెండవ రోజున శ్రీ విప్లంరాజు, శ్రీ బి.యస్. ప్రసాద్ గారలు ఒక్కొక్క రోజు సానుభూతిగా నిరాహారదీక్షబూనారు.

శ్రీ విశ్వనాథం, శ్రీ పి. శ్రీనివాస మూర్తిగార్లు నేడు ఒకరోజు సానుభూతిగా నిరాహార వ్రతం చేశారు. (వి. వి.)

గుంటూరు లేబరుకోర్టుకు మరి రెండు వివాదాలు

హైదరాబాద్, అక్టోబరు 3

తెనాలిలోని పద్మనాభుని నాగిశెట్టి అండ్ కంపెనీవారు తమ పని వానిని తొలగించడంతో శ్రీ సామి వెంకటేశ్వర్లుతో ఏర్పడ్డ వివాదాన్ని గుంటూరు లేబరు కోర్టుకు న్యాయ విచారణకు పంపించారు.

చిత్తూరులోని శ్రీనివాస బస్ సర్వీస్ వారికి, శ్రీ సి. వెంకట మునికి ఏర్పడ్డ వివాదాన్నికూడా గుంటూరు లేబరు కోర్టుకు పంపించారు. (వి. వి)

మున్సిపల్ అధ్యక్షుల సమావేశం

హైద్రాబాద్‌లో ఈ నెల 24 వ తేదీ

హైద్రాబాద్, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చైర్మన్‌ల మండలి సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈ నెల 24 వ తేదీన హైద్రాబాద్‌లో జరుగుతుందని మండలి అధ్యక్షులు శ్రీ ముప్పన్న రామారావుగారు ప్రకటించుతున్నారు. (వి. వి.)

ఎ. ఐ. సి. సి. సమావేశం

ఢిల్లీలో నవంబరు 15 న

న్యూఢిల్లీ, అక్టోబరు 3

వచ్చే అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశం ఢిల్లీలో నవంబరు 15 నుండి 18 వ తేదీవరకు జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా ఇక్కడ తెలియజేశారు.

ఈ సమావేశం జనాంతికంగా జరుగుతుంది. సమావేశంలో శ్రీ గుల్జారీలాల్ నందా సమావేశకర్తగావున్న ఆర్థికవిధాన కమిటీ నివేదిక ఒక్కటే చర్చనీయాంశంగా వుంటుంది.

ఈ నివేదికను ముందుగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నవంబరు 13, 14 తేదీల్లో చర్చించుతుంది.

టి.బి. సీళ్ళ అమ్మకంలో ఆంధ్రకు అగ్రస్థానం

హైద్రాబాద్, అక్టోబరు 3

టి. బి. సీళ్ళ అమ్మకంలో పదవసారి, పదికొండవసారి వరసగా ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానాన్ని సంపాదించుకున్నది. గాంధీ జయంతి సందర్భంతో మొదలయిన 13 వ టి. బి. సీళ్ళ అమ్మకం ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ టి బి. అసోసియేషన్ కార్యదర్శి డా. సోమయ్యగారు ఈ విషయాన్ని తెలియజేశారు.

కౌలుదారీ బిల్లుపై సెలెక్టు కమిటీ

హైద్రాబాద్, అక్టోబరు 3

1962 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లుపై నియమించబడ్డ సంయుక్త సెలెక్టు కమిటీవారు ప్రజల నుండి సూచనలు ప్రాంతాలకు వచ్చి సాక్ష్యాలను, అభిప్రాయాలను మెమొరాండాలను స్వీకరించుతారు.

22 అక్టోబరు నిజామాబాద్ జిల్లా కోర్టులో నిజాం షుగర్ ఫ్యాక్టరీవద్ద సమయం: ఉ. 9-0 నుండి 12-30 వరకూ, మధ్యాహ్నం 2-30 నుండి 5 వరకు.

ఆదే రోజున అక్టోబరు 23 వ

క్రోసూరులో కలరా 8 మంది మరణం

సత్తెనపల్లి, అక్టోబరు 2

సత్తెనపల్లి తాలూకా క్రోసూరు గ్రామంలో సెప్టెంబరు ఆరువారంలో కలరా వలన 8 మంది చనిపోయారు. మరొక 20 మంది కలరా లేగిలి ప్రస్తుతం కోలుకుంటున్నారు. స్థానిక పాఠశాలలు మూసివేశారు.

ఆరోగ్యశాఖవారు టీకాలు వేశారు.

సత్తెనపల్లి పట్టణంలోనూ కలరా వున్నది. తాలూకాలో అనేక గ్రామాలలో కలరా, మశూచి మొదలగు అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఇటీవల పెద్ద వర్షాలవలన ఏర్పడిన ముసుగువల్ల, యితరచోట్లనుండి వచ్చే వారికలు యీ జబ్బు వచ్చినట్లు అనుకుంటున్నారు.

ఆయుర్వేద కళాశాల విద్యార్థుల నిరాహార దీక్ష

హైద్రాబాద్, అక్టోబరు 3

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థి అయిన శ్రీ మోహన్ రాజు ఆమరణ నిరాహార దీక్ష పూనాడు. నేటితో ఆయన నిరాహార దీక్ష పూని మూడు రోజులు పూర్తి అయ్యాయి.

నిరాహారవ్రతం మొదలైన మొదటి రోజున శ్రీ ప్రభాకరగుప్త, రెండవ రోజున శ్రీ విప్లంరాజు, శ్రీ బి.యస్. ప్రసాద్ గారలు ఒక్కొక్క రోజు సానుభూతిగా నిరాహారదీక్షబూనారు.

శ్రీ విశ్వనాథం, శ్రీ పి. శ్రీనివాస మూర్తిగార్లు నేడు ఒకరోజు సానుభూతిగా నిరాహార వ్రతం చేశారు. (వి. వి.)

గుంటూరు లేబరుకోర్టుకు మరి రెండు వివాదాలు

హైదరాబాద్, అక్టోబరు 3

తెనాలిలోని పద్మనాభుని నాగిశెట్టి అండ్ కంపెనీవారు తమ పని వానిని తొలగించడంతో శ్రీ సామి వెంకటేశ్వర్లుతో ఏర్పడ్డ వివాదాన్ని గుంటూరు లేబరు కోర్టుకు న్యాయ విచారణకు పంపించారు.

చిత్తూరులోని శ్రీనివాస బస్ సర్వీస్ వారికి, శ్రీ సి. వెంకట మునికి ఏర్పడ్డ వివాదాన్నికూడా గుంటూరు లేబరు కోర్టుకు పంపించారు. (వి. వి)

మున్సిపల్ అధ్యక్షుల సమావేశం

హైద్రాబాద్‌లో ఈ నెల 24 వ తేదీ

హైద్రాబాద్, అక్టోబరు 3

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ చైర్మన్‌ల మండలి సమాఖ్య కార్యవర్గ సమావేశం ఈ నెల 24 వ తేదీన హైద్రాబాద్‌లో జరుగుతుందని మండలి అధ్యక్షులు శ్రీ ముప్పన్న రామారావుగారు ప్రకటించుతున్నారు. (వి. వి.)

ఎ. ఐ. సి. సి. సమావేశం

ఢిల్లీలో నవంబరు 15 న

న్యూఢిల్లీ, అక్టోబరు 3

వచ్చే అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశం ఢిల్లీలో నవంబరు 15 నుండి 18 వ తేదీవరకు జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా ఇక్కడ తెలియజేశారు.

ఈ సమావేశం జనాంతికంగా జరుగుతుంది. సమావేశంలో శ్రీ గుల్జారీలాల్ నందా సమావేశకర్తగావున్న ఆర్థికవిధాన కమిటీ నివేదిక ఒక్కటే చర్చనీయాంశంగా వుంటుంది.

ఈ నివేదికను ముందుగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నవంబరు 13, 14 తేదీల్లో చర్చించుతుంది.

టి.బి. సీళ్ళ అమ్మకంలో ఆంధ్రకు అగ్రస్థానం

హైద్రాబాద్, అక్టోబరు 3

టి. బి. సీళ్ళ అమ్మకంలో పదవసారి, పదికొండవసారి వరసగా ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానాన్ని సంపాదించుకున్నది. గాంధీ జయంతి సందర్భంతో మొదలయిన 13 వ టి. బి. సీళ్ళ అమ్మకం ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ టి బి. అసోసియేషన్ కార్యదర్శి డా. సోమయ్యగారు ఈ విషయాన్ని తెలియజేశారు.

కౌలుదారీ బిల్లుపై సెలెక్టు కమిటీ

హైద్రాబాద్, అక్టోబరు 3

1962 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ బిల్లుపై నియమించబడ్డ సంయుక్త సెలెక్టు కమిటీవారు ప్రజల నుండి సూచనలు స్వీకరించి సాక్ష్యాలను, అభిప్రాయాలను మెమొరాండాలను స్వీకరించుతారు.

22 అక్టోబరు నిజామాబాద్ జిల్లా కోర్టులో నిజాం షుగర్ ఫ్యాక్టరీవద్ద సమయం: ఉ. 9-0 నుండి 12-30 వరకూ, మధ్యాహ్నం 2-30 నుండి 5 వరకు.

ఆదే రోజున అక్టోబరు 23 వ

ఏడెన్‌లో దిగిన యెమెన్ విమానం

యెమెన్‌కు వ్యతిరేకంగా బ్రిటిష్ పైలట్ ప్రచారం

ఏడెన్, అక్టోబరు 3

బ్రిటిష్, అమెరికన్, ఇటలీ, లెబనాన్, తదితర దేశాల దౌత్య ప్రతినిధులను నూతన యెమెన్ రిపబ్లిక్ రాజధాని "సానా" నుండి తిప్పించి తీసుకొని బయల్దేరిన ఒక యెమెన్ డకోటా విమానం ఏడెన్‌కు దిగింది. ఈ విమానాన్ని ఒక బ్రిటిష్ పైలట్ నడిపాడు.

యెమెన్ రెండో రాజధానియైన "తైజ్"కు వెళ్ళవలసిందిగా యెమెన్ రిపబ్లిక్ ప్రభుత్వం ఉత్తర్వులివ్వగా ఈ విమానం, మార్గం మార్చుకొని ఏడెన్‌కు వచ్చింది.

విమాన చోదకుడు తరువాత పత్రికల వారితో మాట్లాడుతూ, యెమెన్ నుండి ఎవరూ బయటికి వెళ్ళడానికి అనుమతించడం లేదని చెప్పాడు. తైజ్‌లో వుంటున్న ఒక్కా మాజీ ఇటలీమంత్రి అవరోగిల్లిటోకు మాత్రమే యెమెన్ వదలి వెళ్లడానికి అనుమతివ్వబడిందట.

యెమెన్ రాజున్నాడా?

ఏడెన్, అక్టోబర్ 3

గతవారం యెమెన్‌లో తిరుగుబాటు జరిగిన మరుసటి రోజున యెమెన్ రాజు ఇమామ్ మహమ్మద్ సెనికుని దుస్తుల్లో తప్పించుకొని పోయాడని, ప్రస్తుతం ఈయన యెమెన్ రాజధాని సానాకు ఉత్తరంగా "హజ్జ" అన్న ప్రాంతంలో తలదాచుకొంటున్నట్లు యెమెన్ అంతటా పుకార్లు బయల్దేరాయి.

ఈ విషయాన్ని నేడొక పశ్చిమ జర్మన్ దౌత్యవ్యవహర్త వెల్లడించాడు. ఇతను నేడు సానా నుండి ఇక్కడికి విమానంలో వచ్చాడు.

బెన్ బెల్లా, ఖిద్దర్ మధ్య వైరం

కెయిరో రాజకీయ పరిశీలకుల కథనం

కెయిరో, అక్టోబరు 3

ఆల్జీరియా ప్రధాని బెన్ బెల్లాకు, ఇటీవల సంక్షోభంలో ఆయనకు ఒక సన్నిహిత మిత్రుడుగా పనిచేసిన మహమ్మద్ ఖిద్దర్‌కు గిట్టటంలేదని ఇక్కడి రాజకీయజ్ఞులు అంటున్నారు.

ఆల్జీరియా కొత్త మంత్రివర్గంలో ఖిద్దర్‌కు ఏస్థానమూ ఇవ్వకపోవటానికి ఈ వైరమే కారణమని ఈ పరిశీలకులంటున్నారు. తనను విదేశాంగ మంత్రిగా బెన్ బెల్లా నియమించుతారని ఖిద్దర్ ఆశించారు.

ఆకస్మికంగా ఖిద్దర్ ఇక్కడికివచ్చి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్‌ను కలుసుకొని మాట్లాడారు. బెన్ బెల్లాకు, తనకు మధ్య ఘర్షణవస్తే నాజర్ ఎవరిని బలపరుస్తారో తెలుసుకోవేందుకే ఖిద్దర్ ఇక్కడికి వచ్చారని పరిశీలకుల వ్యాఖ్య. అయితే బెన్ బెల్లాకు నాజర్ గట్టి మిత్రుడగనుక ఖిద్దర్‌కు ఇక్కడ పెద్ద ఆశకనుపించడంలేదంటున్నారు.

నాలుగు రోజులకిందట ఖిద్దర్ ఇక్కడికి వచ్చినప్పుడు ఆహ్వానించేందుకు ఆల్జీరియా దౌత్యప్రతినిధులెవ్వరూ విమానాశ్రయానికి పోలేదు.

ఇటీవలి సంక్షోభానికి వెనక ఖిద్దర్ కూడ ఉన్నట్లు అభిజ్ఞవర్గాల వార్తలు.

కేరళలో ప్రయివేటు పాఠశాలలు

వచ్చే సంవత్సరంనుండి అనుమతిస్తామని ముఖ్యమంత్రి వెల్లడి

తిరువనంతపురం, అక్టోబరు 3

వచ్చే విద్యా సంవత్సరంలో కొన్ని ప్రాథమిక పాఠశాలలను ప్రయివేటుగా నెలకొల్పడానికి దరఖాస్తులను త్వరలోనే ఆహ్వానించనున్నామని, కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

అటువంటి ప్రాథమిక పాఠశాలలు మొత్తం ఎన్ని తెరవాలో ఇంతవరకు నిర్ణయం తీసుకోవలేదని ఆయన అన్నారు.

ప్రాథమిక పాఠశాలల విషయమై మాజీ పి. యస్. పి. ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్లకు, అప్పుడు ఈ ముఖ్యమంత్రిగా వున్న శ్రీ ఆర్. శంకర్ నాయకత్వాన గల మంత్రివర్గంలోని కాంగ్రెసు సభ్యులకు తీవ్రమైన భేదాభిప్రాయాలు పొడసూపాయి.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. కె. చాంక్రపణ్ వేసిన ప్రశ్నకు సమాధానంగా ఈ సంవత్సరం, ప్రధానంగా ప్రాంతీయ సౌకర్యాలను దృష్టిలో వుంచుకొని 525 పాఠశాలలకు మంజూరు ఇచ్చామని శ్రీ శంకర్ తెలియజేశారు. ఈ సంవత్సరం మంజూరు ఇచ్చిన స్కూళ్ళకు ఖర్చు అంచనా రు. 132.6 లక్షలు.

ఏకగ్రీవంగా మెరకముడిదాం సమితి ఎన్నికలు

టీపుగుడ్లి, అక్టోబరు 1

శ్రీకాకుళం జిల్లా మెరకముడిదాం సమితి అధ్యక్షులుగా శ్రీ గణపతిరాజు అప్పల నరసింహరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ లొడ్డ రామారావు గార్లు పోటీలేకుండా ఎన్నికయ్యారు.

ఎన్నికలు సెప్టెంబరు 30 న జిల్లా ఆఫీసులో రాజాం మైనింగు కలెక్టరు శ్రీ నిగడమన్ ఆధ్వర్యాన జరుపబడ్డాయి. సమితిసభ్యులు 46గురు హాజరయ్యారు. పోటీలేకుండా ఎన్నికలు జరగడం రాష్ట్రం మొత్తంపైన ఇదొక్కటే అని చెప్పుకుంటున్నారు. సెప్టెంబరు 22 వ తేదీనజరిగిన కోఆప్షనులకుకూడా పోటీజరగలేదు. ఏకగ్రీవంగా జరిగాయి.

కోఆప్షనులో ఎన్నికైనవారు: శ్రీయుతులు పెనుమత్స సాంబయ్యరాజు, కిరణం రామారావు, మతిమూల రామయ్య, రేగానపైడయ్య, శీమతులు రెబటి సూరమ్మ, జామ ఆదెమ్మగారలు. (వి. వి.)

పెనుమూరు సమితి ఎన్నికలు

చిత్తూరు, అక్టోబరు 2

చిత్తూరు జిల్లా పెనుమూరు పంచాయతీ సమితి అధ్యక్షులుగా శ్రీ రామలింగారెడ్డిగారు, ఉపాధ్యక్షులుగా పాపయ్యశెట్టిగారలు ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణాధికారిగా శ్రీ ఎం. రాజగోపాల్ (ఆర్. డి. ఒ.) గారు వ్యవహరించారు.

సమితికి జరిగిన కో-ఆప్షన్‌లలో శ్రీమతి గోపాలమ్మ (పులికిల్లు), శ్రీమతి అమృతమ్మ (ఆకణాంబట్టు), శ్రీ రామలింగారెడ్డి (పాటూరు), శ్రీ ఎస్. గోపాల్ రెడ్డి (సామిరెడ్డిపల్లె), శ్రీ ఆరుముగం (పూతలపట్టు) శ్రీ మునిస్వామి (నందనూరు) గారలు ఎన్నికైనారు.

పోలీసుచే పోలీసు హత్య; ఆత్మహత్య

మదురై, అక్టోబరు 4

రామ్నాడ్ జిల్లాలోని కిడలాడి పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుళ్లుగా నున్న పెరుమాళ్లును, ఓలిముత్తు అనే మరో పోలీసు గత మంగళవారం రాత్రి కాల్చి చంపాడని రామ్నాడ్ పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్త అందింది.

తర్వాత ఓలిముత్తు, వెస్టాకులం అనే పోటుకు పాడుపోయి తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

వెండితెర నవల సిద్ధంగా ఉంది. కాపీ వెల: రు. 0.60 న. పై.

కాపీలకు; చిత్రలేఖ (గంధమాల, 8, సింగారముదలి వీధి మద్రాసు-17.